www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 122 మంగళవారం, జనవరి 27, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో
# పెరిగిన ఇమేజ్

మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన

సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు

26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ

ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత

గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్,జనవరి 26 :** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్



హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడిం చారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ మిగతా2లో...





ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ

పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని

## ప్రత్యేక ఆకర్షణగా
# మోడీ తలపాగా

**న్యూఢిల్లీ,జనవరి 26 :**దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా మిగతా2లో...

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన

ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు

ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**న్యూఢిల్లీ,జనవరి 26 :** దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి మిగతా2లో...

## అమరావతిలో వేడుకలు
# అభినందనీయం

రాజ్యాంగస్ఫూర్తితో ఎపిలో అభివృద్ధి

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,జనవరి 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర మిగతా2లో...

## రాజ్యాంగాన్ని
# కాలరాసిన ఇందిర

అదేబాటలో కాంగ్రెస్ పాలకులు: బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



**హైదరాబాద్,జనవరి 26:** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మిగతా2లో...




2లో

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నాం

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి



2లో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను
# బొందపెట్టాలి

● బిఆర్‌ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు:

కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,జనవరి 26 :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజక వర్గం లోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

(మొదటి పేజీ తరువాయి)

మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

**ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు**

**ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత**

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్**

**హైదరాబాద్,జనవరి 26 :** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంత మైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జివో సవరణ.. సవరణ జీవో నెంబర్ 103 జారీ



**హైదరాబాద్,జనవరి 26 :** ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

# ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

(మొదటి పేజీ తరువాయి)

వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోదీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# అమరావతిలో వేడుకలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సిద్దిపేట,జనవరి 26 :** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. హుస్నాబాద్ నుండి ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు జాతర ముగిసే వరకు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

**● బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు**

**హైదరాబాద్,జనవరి 26 :** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ వంశవతి రమేష్



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 26 (పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి గ్రామంలో సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఉప సర్పంచ్ కొండ తిరుపతి లు ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి పనులను ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్, ఉపాధి కూలీలు జనగాం ఎల్లయ్య కందికొండ కిష్టయ్య, జాడి సమ్మక్క, పాలకుర్తి నాగమ్మ తదితరులు ఉన్నారు.

## నల్లగుంట గ్రామం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...





**ములుగు జిల్లా ప్రతినిధి (వెంకటాపూర్), జనవరి26 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామ పంచాయతీ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి స్వాతంత్ర్య ఫలాలను ప్రతి పౌరునికి అందించడమే ఈ గణతంత్ర దినోత్సవం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు నవ భారతానికి నాంది పలకాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం దుండిగల్?లో ఎఫ్ ఆర్సీ క్లబ్ (ఫ్రెండ్స్ రీ క్రియేషన్ క్లబ్) ఆధ్వర్యంలోఅత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్సీ క్లబ్ నూతన కమిటీని కూడా ఎపుకున్నారు. అధ్యక్షులు అమరం గోపాల్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్: ఈదులకంటి నరసింహ , ప్రధాన కార్యదర్శి: దొంతుల నర్సింహ , సహ కార్యదర్శి: చినంగి రమేష్ , గేమ్స్ సెక్రటరీ: పిట్ల నాగార్జున , ఆర్గనైజింగ్ సెక్రటరీ: ఈటూరి శ్రీశైలం , ముఖ్య సలహాదారు: కృష్ణ , క్యాషియర్ కె. సదానందం , తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్స వేడుకలు



**సనత్ నగర్, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సనత్ నగర్ బస్ స్టాప్ వద్ద మహమ్మద్ మజీద్ ( అడ్డు) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గా కోట నీలిమ పాల్గొన్నారు. ఆమె జండా ఆవిష్కరించి సుమారు 100 మంది చిన్న పిల్లల కు ఎక్సాం ప్యాడ్స్, పెన్నులు, జామెంట్రీ బాక్స్ లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో స్తానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు..





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశం స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమర యోధులకు, త్యాగమూర్తులకు ఆయన ఘనంగా నివాళు లర్పించారు. ఈ వేడుకల్లో సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం పోలీసు అధికారు లుగా అందరికీ ఉందన్నారు. ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీపీపి లో ఎ ఐ టి యూ సి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి జనవరి 26 (పీపుల్స్ న్యూస్)** కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు, చెల్పూర్ నందు ఎ ఐ టి యూ సి =హెచ్-64 ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏఐటీయూసీ రీజినల్ అధ్యక్షులు కోల శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ అల్లం ఓదెలు హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు రీజినల్ అధ్యక్షులు శ్యామ్ కోల మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేఖ నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం విరమించుకోవాలని కోరారు. లేబర్ కోడ్ లో రాజ్యాంగ సమాఖ్య విధానానికి వ్యతిరేకమని, రాష్ట్రాల ఆమోదం లేకుండా చట్ట సభల్లో చర్చలు లేకుండా చట్టాలు చేయడం అన్యాయమని మాట్లాడారు. భారత రాజ్యాంగం కార్మికులకు కల్పించిన హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంట మహేందర్, నగావత్ రాజు నాయక్, పెద్దపల్లి రవి, రీజినల్ సెక్రటరీ గోపిరెడ్డి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారావు, ట్రెజరర్ బొమ్మకంటి పవన్ కుమార్ జనగం. అనూష, ఓరుగంటి రాజు, గూడెపు సుధాకర్, చిట్టెపు అశోక్, సొల్లేటి సందీప్, పిప్పాల శ్రీపాల్, మేకల రాజ్ కుమార్, బానోత్ నర్సింహా, కొలుగురి చిరంజీవి, రాజేష్ పెరుక, బండి రాజు, కొప్పుల రవి, ఎండి. సమీర్, అల్లం వేణు, పోట్ల గోపి, కీర్తి రాజు, బానోత్ వెంకన్న, అన్నం కొమురయ్య, దూడే రవీందర్, సీతారాములు, మరాఠీ శంకర్, మాతంగి భూమయ్య, ముబారక్, మెండు శ్రీనివాస్, పెరుగు రాజు, ఒంటెరు చందర్ , టేకుల లక్మయ్య, కోటి, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు

# మేడారం సమ్మక్క సారక్క స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం





**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 26 (పీపుల్స్ న్యూస్):** కల్లు గీత కార్మిక సంఘం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ ములుగు : జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పులి నర్సయ్య గౌడ్ లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథిగా హాజరైన గుండె బోయిన రవిగౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సమ్మక్క సారక్క పోరాటాల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా కూడా కల్లుగీత కార్మిక సమస్యల మీద ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. 50 సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులందరికీ పెన్షన్ సైట్ ఓపెన్ చేసి వృత్తి పింఛన్ అందరికీ ఇవ్వాలని టూవీలర్ బైకులు వెంటనే ఇవ్వాలని ఏజెన్సీ ఏరియాలో రద్దయిన సొసైటీలను ముఖ్యమంత్రి గారు తక్షణమే స్పందించి పునరుద్ధరణ చేసి కల్లు గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు.. ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో. బుర్ర జనార్ధన్ వత్సవాయి సారయ్య గౌడ్ గాజుల ఈశ్వర్ గౌడ్ బొనగాని శ్యాంసుందర్ గౌడ్. అనిల్ హెల్త్ కేర్ హాస్పిటల్ డాక్టర్ అనిల్ కుమార్ గౌడ్ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ పైడిమల్ల మౌనిక గౌడ్ మంద రమేష్ గౌడ్ గారు (asi sb డిపార్ట్మెంట్) గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ శ్రీపతి రాకేష్ గౌడ్ గోపగాని రాజు గౌడ్ గుండె బోయిన ప్రకాష్, రాజు గౌడ్ లతో పాటు 35 మంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో త్రివర్ణ పథకావిష్కరణ









**వెంకటాపూర్ (రామప్ప) ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 26 (పీపుల్స్ న్యూస్)** మండలంలోని పాలంపేట గ్రామంలో గల జర్నలిస్టు కాలనీ వద్ద 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.. రామప్ప జర్నలిస్టు సొసైటీ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి శివ జండా పథకాన్ని ఎగరవేసి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం అందరూ రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగిశెట్టి రాజేందర్, కేతిరి బిక్షపతి, ఆకుల రామకృష్ణ, బానోత్ యోగి, గట్టు ప్రశాంత్, దండేపల్లి సారంగం, సామల విక్రమ్ ఎనగందుల శంకర్, ఆలుగొండ రమేష్ దేశిని వినీల్ మామిండ్ల సంపత్, రవిరాజా రమేష్, కందికొండ అశోక్, గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు**



**ఖమ్మం/ఏదులాపురం, జనవరి26/(పీపుల్స్ న్యూస్)** రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రివర్యులు, కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ, బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదవాని కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి టెంపుల్లో మహేశ ఫ్యాన్స్ యూత్ లీడర్ కందుల మహేశ్ పండ్ల పంపిణి



**ఖమ్మం/జనవరి 26/(పీపుల్స్ న్యూస్):** రథ సప్తమి సందర్భంగా ఖమ్మం ఆంజనేయ స్వామి టెంపుల్లో మహేశ్ ఫ్యాన్స్ యూత్ లీడర్ మహేశ్ భక్తులకి పండ్లు పంపిణి చేయటం జరిగింది. అందరూ భక్తి భావాలతో ఉండాలని, కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరూ సోదర భావం కలిగి, దాతృత్వం కలిగి, ఉండాలని అన్నారు, యువత మద్యపానం, మత్తు పదార్థాలకు, దూరంగా ఉండాలని అన్నారు ప్రతి ఒక్కరు కూడా దైవచింతన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కందుల కందుల,మహేశ్, సంధ్య, పద్మ, పలువురు మహేశ్ ఫ్యాన్స్ భక్తులుపాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం లో విలీనం చేస్తామని మభ్యపెడుతున్నారు.

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**






**కూకట్ పల్లి, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం గత 6 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం లో విలీనం చేస్తామని మభ్యపెడుతూ నామినేటెడ్ వ్యవస్థను కొనసాగిస్తుందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు కంటోన్మెంట్ బోర్డును హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జి.హెచ్.ఎం.సి.)లో విలీనం చేయాలని రిలే నిరాహార దీక్షా చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కి సంఘీభావం తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే నిధులను తీసుకు వచ్చి అభివృద్ధి చెయ్యాలన్నా కంటోన్మెంట్ బోర్డు నుంచి చీజ ల అవసరం దృష్ట్యా అభివృద్ధి జరగడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సర్వీస్ ఛార్జీలు 1200 కోట్లను కూడా విడుదల చేయకుండా కంటోన్మెంట్ అభివృద్ధికి బిజేపీ మోకాలడ్డుతుంది అన్నారు. కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేక పోతుందన్నారు. 2020 లో జరగాల్సిన కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వం గత 6 సంవత్సరాలుగా బిజేపి పార్టీ వ్యక్తులను సంవత్సరానికి ఒకరి చొప్పున నామనేట్ చేసి నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కాలం వెళ్ళదీస్తుంది అన్నారు. స్థానిక యంపీ ఈటెల రాజేందర్ గారు ఎన్నికల ప్రచారంలో తనను గెలిపిస్తే విలీనం సాధిస్తానని ప్రగల్భాలు పలికి ఇప్పుడు పత్తా లేకుండా పోయారు, విలీనం చేపిస్తారా లేక రాజీనామా చేస్తారా మీరే తేల్చుకోవాలన్నారు.

# డిజిపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**హైదారాబాద్: క్రైమ్ బ్యూరో, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం డిజిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డిజిపి డి.ఎస్. చౌహాన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. శాంతి భద్రతల విభాగం ఏఐజీ రమణ కుమార్, లీగల్ ఎస్పీ సతీష్, సీఎస్?ఓ యోగేశ్వరరావు, డీఎస్పీ వేణుగోపాల్ , డిజిపి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాజ్యాంగ రక్షణతోనే నిజమైన గణతంత్రం..!!

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం ప్రమీల, నగేష్, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు.**





**గోదావరిఖని జనవరి 26 (పీపుల్స్ న్యూస్):**భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే పునాదుల పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల,నగేష్, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ సమతా గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా, రాజ్యాంగ స్పృహను మేల్కొలిపే దినంగా మారాలని ఆకాంక్షించారు. శతాబ్దాలుగా అణచివేతకు గురైన వర్గాలకు సమాన పౌరసత్వ హక్కులు కల్పించడమే భారత గణతంత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.డా.బి.ఆర్.అంబేడ్కర్ గణతంత్రాన్ని కేవలం రాజకీయ వ్యవస్థగా కాకుండా సామాజిక మార్పుకు సాధనంగా భావించారని గుర్తు చేశారు. సమాజంలో అసమానతలు తొలగినప్పుడే నిజమైన గణతంత్రం సాధ్యమవుతుందని అంబేడ్కర్ విశ్వసించారని తెలిపారు. భగవాన్ బుద్ధుడు బోధించిన కరుణ, మైత్రీ, తర్కం వంటి విలువలే భారత రాజ్యాంగానికి నైతిక బలాన్ని ఇస్తాయని అన్నారు.మూఢనమ్మకాలు, కుల బానిసత్వం నుంచి సమాజాన్ని విముక్తి చేసేందుకు అంబేడ్కర్ ప్రబోధించిన నవయాన బౌద్ధం నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గణతంత్ర ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని,యువత సామాజిక బాధ్యతతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ ఆశయాలను రక్షిస్తూ,బుద్ధుని ధమ్మ మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లేపల్లి తులసి, 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, ఎన్టిపిసి మహిళా అధ్యక్షురాలు నాస సునిత, యూత్ నాయకులు జూలా అవినాష్,చిలుక రాజయ్య, జింక రాజయ్య, మంథని శ్రీకాంత్, నాగభూషణం, వెంకటస్వామి, సమతా సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి శాంతికుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, దార మొండయ్య, బెక్కం నిఖిల్ సాయి, హరక్షిత, తాళ్లపెల్లి రవళి, అంగన్వాడి టీచర్లు, యూపీఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికీ ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పించింది

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**







**కూకట్ పల్లి, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికీ ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పించిందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో కైతలపూర్, బాలాజీనగర్, గాయత్రినగర్, బాలానగర్, ప్రకాశం నగర్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, స్థానిక నాయకులతో కలసి జాతీయ జెండాలు ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, గణేష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పన్నాల రాజశేఖర్ రెడ్డి, బాలయ్య, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్,హేమంత్, సృంజిత్ గౌడ్, అరుణ్ గౌడ్, బాలాజీ మనోహర్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, మాట్టె రమాదేవి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, మాట్టె ప్రసన్న కుమార్, మహేందర్, రాము గౌడ్, మధు మోహన్, శ్రీకాంత్ ముదిరాజ్, జహంగీర్, సుంకన్న, విట్టల్ రెడ్డి, కనకయ్య, జమీల్, పవన్, జిబిన్, జావీద్ అలీ, పర్వేజ్, రాకేష్, స్వర్ణలత, నరేష్ ముదిరాజ్, దీపిక, అనుశ్రీ, విద్యాధర శర్మ, జలంధర్, ఎన్ వి ఆర్ శాస్త్రి, విశ్వనాథ్ శర్మ, యాదగిరి, నాగరాజు గౌడ్, ఈశ్వర్ రావు, బండి జనార్దన్, యాదిరెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్ గౌడ్, వీరేశం, దామోదర్, అశోక్, బాల్రాజ్, సాయిబాబా, మల్లేష్, శ్రీను, ప్రదీప్, వెంకటేష్ సీనియర్ నాయకులు, స్థానిక కాలనీవాసులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









**సైబరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్?లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న ఢిల్లీలోని ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. అలాగే 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించుకుని, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకుని, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని వివరించారు.భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని సీపీ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవులన్నీ ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధుల ద్వారానే నిర్వహిస్తున్నారని, ఇదే ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది కూడా రాజ్యాంగ పరిమితుల్లోనే తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళా సాధికారత, మహిళల ఓటు హక్కు వంటి హక్కులను రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆసియా,ఆఫ్రికా, యూరప్ సహా పలు దేశాల్లో రాజకీయ అస్థిరతలు, తిరుగుబాట్లు కనిపిస్తున్నప్పటికీ, భారతదేశం సురక్షితంగా నిలబడటానికి దృఢమైన రాజ్యాంగమే ప్రధాన కారణమని సీపీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల హక్కులను రక్షిస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పథకాల్లో ప్రతిభ కనబర్చిన సైబరాబాద్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం "పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ" అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సీపీ అభినందించి సన్మానించారు. అలాగే నలుగురికి అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. వీరిలో రిటైర్డ్ రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్ సీ నాయక్, ఎస్ఐ షేక్ అబ్దుల్లా (మైలార్దేవ్‌పల్లి పీఎస్), ఏఎస్ఐ కె. రవీందర్ రెడ్డి (రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్), ఏఎస్?ఐ పొల్లంగారి సత్యనారాయణ రెడ్డి (మైలార్దేవ్‌పల్లి పీఎస్)లకు ఈ పతకాలను ప్రదానం చేశారు. అలాగే ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన 11 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు ప్రదానం చేశారు. వీరిలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గోనె సురేష్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ కె. నాగేశ్, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ కుమ్మరి సురేందర్, కానిస్టేబుళ్లు అవుసుల పురుషోత్తం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ (ఎశీ టీ); లింగాల కరుణాకర్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్;ఎం. యాదయ్య, ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ సిద్ధాపురం చంద్రశేఖర్, ఆర్?టీఏఎంసెల్;కె. కిషోర్ బాబు,సీటీసీ సైబరాబాద్; రాజమోని జనార్ధన్,ఈ--చలాన్ విభాగం; ఇ. కృష్ణయ్య, ఆర్?టీఏఎం సెల్; గొల్ల ప్రవీణ్ కుమార్, ఆర్‌టీఏఎం సెల్ సీపీ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, కూకట్?పల్లి డీసీపీ రితిరాజ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, డబ్ల్యూ ఁ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏడీసీపీలు, ఏసీపీలు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇన్ స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్, వివిధ సెక్షన్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**రూ. 3.5 లక్షల విలువైన డీసీఎం వాహనంతో పాటు జనరేటర్‌ను స్వాధీనం.**







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను బాలానగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి సీఐ నర్సింహారాజు, డిఐ సక్రమ్, ఎస్ఐ సరితా రెడ్డి తోకలిసి వివరాలను వెల్లడించారు. ఈ నెల 18న బాలానగర్ ఐడీపీఎల్ హట్స్ సమీపంలోని ప్రహ్లాద్ టింబర్ డిపో పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన డీసీఎం (ఎపీ10బీడి 2015) చోరీకి గురైంది. వాహన యజమాని యూసఫ్ బాబా ఈ నెల 21న విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న క్రైమ్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సుమారు 350 కిలోమీటర్లు దాదాపు 225 సీసీటీవీలు పరిశీలించి నిందితులు కర్ణాటకలోని బసవకళ్యాణ్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారి కదలికలపై నిఘా ఉంచి, నిందితుల నివాస స్థావరంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా, దొంగిలించిన డీసీఎం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా, కోరేలి గ్రామంలో దాచినట్లు నిందితులు అంగీకరించారు. పోలీసులు ఈ కేసులో ఇద్దరు నిందితులు మహమ్మద్ ఖదీర్ (35), మహమ్మద్ తాజద్దీన్ (42) లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు దిగ్య, ఫాకరుద్దీన్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఏసీపీ తెలిపారు. నిందితులను రిమాండ్?కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుల నుంచి రూ. 3.5 లక్షల విలువైన డీసీఎం వాహనంతో పాటు జనరేటర్‌ను స్వాధీనం చేసుకున్నారు.సమర్థవంతంగా పని చేసినిందితులను పట్టుకున్న క్రైమ్ బృందం ఏఎస్ఐ హనుమయ్య, కృష్ణ, ఇఫతేకర్,శ్రీనివాస్,జకీర్‌లను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించి నగదు పురస్కారాలు అందించారు.

# గాదె స్రవంతి--సుధాకర్ నాయకత్వంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





**రామగుండం జనవరి 26 (పీపుల్స్ న్యూస్)** ఆకెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సర్పంచ్ గాదె స్రవంతి--సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశభక్తి నినాదాల మధ్య జండా ఎగరావేశారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, గణతంత్ర విలువలను ప్రతి పౌరుడు కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు.వేడుకల్లో భాగంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ సేవకులను సన్మానించారు. చిన్నారులు, యువత దేశభక్తి గీతాలు ఆలపించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని వక్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ కోడిపుంజు రమేష్, ఉప సర్పంచ్ ఐలవేణి అనసూర్య, వార్డు సభ్యులు ఉప్పులేటి శేఖర్, రాయిల్లా సాగర్, ఉప్పులేటి మల్లమ్మ, ఉప్పులేటి మమత, మర్రి రాజ్ కుమార్, ఉప్పులేటి పద్మ, మెండే కవిత పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు సుంకె నర్సింగ్, విద్య కమిటీ చైర్మన్ గెల్లు రజిత--కుమార్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పులే పవన్, అంగన్వాడీ కార్యకర్త సున్నం విజయలక్ష్మి, మహిళా గ్రూప్ సీఏ నంది లావణ్యతో పాటు గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.దేశభక్తి, ప్రజాసేవ, ఐక్యత అనే విలువలతో ఆకెనపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం స్ఫూర్తిదాయకంగా నిర్వహించబడింది.

# పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు జాతీయ జెండా ఎగురవేసే నైతిక హక్కు లేదు

## బీఆర్ఎస్ నేతలు

**శేరిలింగంపల్లి, జనవరి 26, (పీపుల్స్ న్యూస్ ) :** రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసే నైతిక హక్కు లేదని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూ.. అదే. కన్నతల్లి లాంటి పార్టీని, నమ్మిన ప్రజలను మోసం చేసిన ద్రోహులు వారని. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శేరిలింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్న నిరసన చేపట్టారు.. అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి, నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల పర్వంపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా మాజీ కనీస వేతనాల బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డిలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధం, సిగ్గుచేటు. నేటి నాయకుల తీరు చూస్తుంటే.. వీరి భరతం



పట్టడానికి అంబేద్కర్? మళ్లీ పుట్టి రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరు బీ–ఫాం ఇస్తే గెలిచారో, ఏ గుర్తు చూసి ప్రజలు ఓట్లు వేశారో.. ఆ పార్టీని, ప్రజలను నట్టేట ముంచడం హేయమైన చర్య అని అన్నారు. దైవసాక్షిగా చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించిన వీరు ప్రజాస్వామ్య వాదులా? లేక పదవీ వ్యామోహంతో కక్కుర్తి పడేవారాని ఘాటుగా ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టేలా, పార్టీ మారిన వారిని శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించేలా రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ సాక్షిగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం



చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్లకార్డులు చేబూని నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్? నాయకులు మల్లికార్జున్ శర్మ, పర్నంది శ్రీకాంత్, గంగారాం సంగారెడ్డి, మిద్దెల మల్లరెడ్డి, తిరుమలేష్, బాబు మల్లేష్, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కిరణ్ యాదవ్, కార్తిక్ రాయల, అడ్వకేట్ శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్, పొట్ట నరేందర్ యాదవ్, రాజు, ఎండీ సలీం, అనిల్ రెడ్డి, తౌటి సంతోష్ రెడ్డి, వంశీ, ఎండీ గౌస్, వర లక్ష్మీ, జామీర్, అనంత రెడ్డి, కృష్ణ గౌడ్, శోభ, బాబ్యూ, జే వీన్ రావు, నగేష్ రెడ్డి, గిరి, ఇబ్రహీం, సునీత, శభనా, దివ్య రెడ్డి, రాజీ, ఫయస్, శ్రీను సహా సుమారు 200 మందికి పైగా కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలకు నిదర్శనంగా ముస్త్యాలలో రిపబ్లిక్ డే వేడుకలు..!!





## మాజి సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో
## జెండా ఆవిష్కరణ నుండి ,క్రికెట్ టోర్నమెంట్ వరకు -- రామగిరి లావణ్య ఆధ్వర్యంలో జాతీయ ఉత్సవం.

**రామగుండం జనవరి 26 (న్యూస్)** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి రామగిరి లావణ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని జాతీయ జెండా వద్ద జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి లావణ్య -- నాగరాజు ఆధ్వర్యంలో రామగిరి నంబమ్మ -- కన్నం బొందయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో సుందిల్ల టీం విజేతగా నిలిచి మొదటి బహుమతి రూ.10,000, గడ్డంపల్లి టీం రన్నర్స్?గా నిలిచి రెండో బహుమతి రూ.5,000 పొందింది.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుందిల్ల కృష్ణ, వార్డ్ మెంబర్లు నీలం



శ్రీనివాస్, దేగ సందీప్, గోసిక విజయ్, హెచ్.ఎం. రాజేందర్, ఉపాధ్యాయులు జయ మల్లేశ్వరి, ఎంఆర్పీఎస్ నాయకులు అవునూరి లింగమూర్తి, బీసీ నాయకులు సుంకరి పోతారాజు, యూత్ నాయకులు కన్నం సంజీవ్, ఆత్మకూరి సదానందం, సుందిల్ల రాకేష్, ఎల్కటూరి అరవింద్, ఓదెలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం గణతంత్రంగా అవతరించిందని, డా. బి.ఆర్. అంబేద్కర్ మేధస్సు వల్ల సమానత్వం, న్యాయం, హక్కులతో కూడిన రాజ్యాంగం దేశానికి లభించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు శోభనిచ్చారు.

# గోలివాడ సమ్మక్క--సారక్క జాతరకు విస్తృత ఏర్పాట్లు..!!







## అధికారులతో సమీక్షించిన తాసిల్దార్ తూము రవీందర్ పటేల్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 26 (పీపుల్స్ న్యూస్):**అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క--సారక్క జాతర ఏర్పాట్లను తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ స్వయంగా పరిశీలించారు. జాతరకు సంబంధించిన గద్దెల నిర్మాణ పనులతో పాటు పరిసర ప్రాంతాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, జాతరను భక్తులు సౌకర్యంగా, భద్రంగా నిర్వహించుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులతో సమావేశమైన తాసిల్దార్, భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలు ఎక్కడా లోపం లేకుండా ఉండాలని స్పష్టం చేశారు.గద్దెల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, చెత్త



సేకరణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని సూచించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారుల మరమ్మతులు, బ్యారికేడ్లు, దిశా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే జాతర సమయంలో భద్రతా లోపాలు తలెత్తకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య శిబిరాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతంగా నిర్వహించాలని తాసిల్దార్ రవీందర్ పటేల్ తెలిపారు.జాతర నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని హెచ్చరించిన ఆయన, కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్‌లో మహిళా సాధికారతకు బాటలు..!!

## ఆర్షా ఫౌండేషన్ కుట్టు మెషిన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**రామగుండం జనవరి 26 (పీపుల్స్ న్యూస్)** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్?లో మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించే లక్ష్యంతో ఆర్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మెషిన్ శిక్షణ కేంద్రం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణ కేంద్రాన్ని బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యా రాణి, ట్రైనర్ సత్యవతి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు, మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ స్వయం ఉపాధి సాధించి స్వావలంబనతో జీవించాలన్నదే ఈ శిక్షణ కేంద్రం లక్ష్యమని తెలిపారు. మహిళల అభివృద్ధికి ఆర్షా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని వారు అభినందించారు.ఆర్షా ఫౌండేషన్ వ్యవస్థాపకులు హర్ష బుడిదా మాట్లాడుతూ, మహిళల నైపుణ్యాభివృద్ధి ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ రెడ్డి, జనగామ మండల్ అధ్యక్షులు భూమయ్య, లక్ష్మీనగర్ మండల్ అధ్యక్షురాలు అపర్ణ, పిడుగు కృష్ణ, సంతోష్, మీసా వికాస్, లావణ్య, అభిలాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొని శిక్షణ కేంద్రాన్ని విజయవంతం చేశారు.మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలమని పేర్కొన్న ఆర్షా ఫౌండేషన్ ప్రతినిధులు, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

# నర్రాశాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు..

## విద్యార్థుల్లో రాజ్యాంగ స్పృహ పెంపొందించాల్సిన అవసరం
## హైదరాబాద్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ శ్రీనివాస్







**రామగుండం జనవరి 26 (పీపుల్స్ న్యూస్)**భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన స్మృతిగా జరుపుకునే గణతంత్ర దినోత్సవం దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని హైదరాబాద్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ డి. శ్రీనివాస్ అన్నారు. ఎన్టిపిసి నర్రశాలపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగగా కాకుండా రాజ్యాంగ విలువలను గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. బాల్యదశ నుంచే దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందిస్తేనే బలమైన భారతదేశం రూపుదిద్దుకుంటుందని అన్నారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగరాజు గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరిస్తూ విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం ద్వారా విద్యారంగానికి విశేష సేవలు అందిస్తున్న ఉపాధ్యాయురాలు ప్రమీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ప్రీ--ప్రైమరీ విద్యార్థులకు అంకితభావంతో సేవలందిస్తున్న దీపికను కూడా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ ప్రమీల, ప్రీ--ప్రైమరీ టీచర్ దీపిక, రాజేశ్వరి, రాజేశం, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు సరిత, డివిజన్ యూత్ అధ్యక్షులు ఈదునూరి శ్రీకాంత్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి..!!

## కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్





**రామగుండం 26 (పీపుల్స్ న్యూస్):** ఎన్ టి పి సి లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చడం జరిగిందిఈ కార్యక్రమానికి ఎన్టిపిసి పట్టణ ఎన్నికల ఇన్చార్జిగా వచ్చినటువంటి ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు జరగబోతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి తోపాటు మన శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గారు చేస్తున్నటువంటి కని విని ఎరుగని అభివృద్ధిని మరియు అవినీతి రహిత పాలనను ప్రజలకు వివరిస్తూ మన పార్టీ అభ్యర్థు లను గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కార్యకర్తలే పార్టీకి అండ దండా అని కాబట్టి కార్యకర్తలు అంత కంకణ బద్ధులై అభ్యర్థుల గెలుపు కొరకు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్ మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ అమ్ము శ్రీనివాస్ మగిడి రాకేష్ ఉప సర్పంచ్ రాకేష్ తో పాటు మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రకోటలో 'భారత్ పర్వ్ 2026'- ఈనెల 31 వరకు శకటాల ప్రదర్శన- 10ఏళ్లుగా నిర్వహణ!

**దిల్లీ :** గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా కేంద్ర నిర్వహించే వార్షిక జాతీయ సాంస్కృతిక, పర్యాటక ఉత్సవం 'భారత్ పర్వ్' సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ జనవరి 26 నుంచి 31 వరకు దిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో జరగనుంది. ఈ మేరకు పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించనున్నారు.'భారత్ పర్వ్ అనేది కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహించే వార్షిక కార్యక్రమం. ఇది భారత్ సాంస్కృతిక, కళాత్మక, వంటకాల, ఆధ్యాత్మిక వారసత్వాన్ని వేడుకగా జరుపుకునేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అదే సమయంలో 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్', 'దేఖో అప్నా దేశ్' వంటి జాతీయ కార్యక్రమాలను దీని ద్వారా ప్రమోట్ చేయనున్నారు. సంవత్సరాలుగా ఈ ఉత్సవం భారత వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే ప్రధాన వేదికగా మారినట్లు ' పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది.భారత్ పర్వ్ ప్రధాన ఉద్దేశమిదేభారత విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడమే ఉత్సవం ప్రధాన ఉద్దేశమని పర్యాటక మంత్రిత్వశాఖ పేర్కొంది. అంతేకాకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించడం, కళాకారులను, హస్తకాళలకు ఒక వేదికను కల్పించడం, సాంస్కృతిక భాగస్వామ్యం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే ఈ ఉత్సవం లక్ష్యమని వివరించింది. భారత్ పర్వ్ 2026 ప్రధాన ఆకర్షణలు :ఈ ఏడాది నిర్వహించనున్న భారత్ పర్వ్ కార్యక్రమంలో కొన్ని ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి.41వ గణతంత్ర దినోత్సవ శకటాల



ప్రదర్శనవివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నార్త్ జోన్ కల్చరల్ సెంటర్, సంగీత్ నాటక్ అకాడమీ నుంచి ప్రముఖ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలుసాయుధ దళాలు, పారామిలిటరీలతో 22 బ్యాండ్ల ప్రదర్శనలుదేశీయ వంటకాలను ప్రదర్శించేలా 60 స్టాళ్లతో కూడిన గ్రాండ్ ఫుడ్ కోర్ట్, ప్రత్యక్షంగా వంటల ప్రదర్శనలురాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, 102 హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాళ్లు34 రాష్ట్ర పర్యాటక పెవిలియన్లు, 24 కేంద్ర మంత్రిత్వ శాఖ స్టాళ్లుఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్?లు, నాటకాల ప్రదర్శన, క్విజ్ పోటీలు, పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలుఇక భారత్ పర్వ్ కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 25కు పైగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు పాల్గొంటున్నాయని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు, సంఘాలు పాల్గొననున్నాయని వెల్లడించింది.ప్రవేశ వేళాలు, టిక్కెట్ ధరలుభారత్ ఉత్సవ్‌కు ప్రవేశం ఉచితమని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే జనవరి 26న మాత్రం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమై, రాత్రి 9 గంటలకు ఉంటుందని పేర్కొంది. జనవరి 27 నుంచి 31 వరకు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటలకు తెరిచి ఉంటుందని చెప్పింది.స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన, అలాగే ఐక్యత, సాంస్కృతిక గర్వం, మాతృభూమి పట్ల ప్రేమకు ప్రతీక అయిన 'వందేమాతరం'. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది భారత్? పర్వ్ థీమ్ కూడా సంవిధాన ఆత్మ, భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల భాగస్వామ్యం రాజ్యాంగ స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.2016 నుంచి ప్రారంభం2016 నుంచి భారత్ పర్వ్ కార్యక్రమాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జనవరి 26 నుంచి 31 వరకు జరుగుతోంది. భారత్ విభిన్న సంస్కృతులు, వంటకాలు, హస్తకళలు ఒకే చోట ప్రదర్శించడమే ఈ ఉద్దేశం, అయితే కొవిడ్ కారణంగా 2021లో వర్చువల్గా 2021.ఎశీవి ద్వారా నిర్వహించారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో అలరించిన 30 శకటాలు

**దిల్లీ :** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ దిల్లీలోని కర్తవ్య పథ్‌లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు ప్రదర్శించిన 30 శకటాలు అలరించాయి. వీటిలో 4 శకటాలు వందేమాతరం థీమ్‌తో, మరో 7 శకటాలు ఆత్మనిర్భర్ భారత్ థీమ్‌తో ఆకట్టుకున్నాయి. మిగతా శకటాలను రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదా యాలు,




కళలను అద్దంపట్టేలా, ప్రభుత్వ పథకాల విజయాన్ని చాటిచెప్పేలా కళాత్మకంగా రూపొం దించారు. మొత్తం 30 శకటాల్లో 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలవి కాగా, 13 కేంద్ర మంత్రిత్వ శాఖలవి. అన్ని శకటాలు, వాటి థీమ్‌లతో ముడిపడిన సమాచారాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం.పుదుచ్చేరికేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి చెందిన శకటం అక్కడి సంస్కృతి, సంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని అద్దంపట్టింది. యునెస్కో గుర్తింపు పొందిన ఆరో విల్ టౌన్‌షిప్ నమూనాను ఇందులో హైలైట్ చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా మానవ ఐక్యతను ప్రదర్శించే ప్రతీకగా ఆరో విల్‌ను చూపించారు. 1968 ఫిబ్రవరి 28న శ్రీ అరబిందో ఆధ్యాత్మిక సహకారి అయిన మిర్రా అల్ఫాస్సా ఈ టౌన్‌షిప్‌ను స్థాపించారు. పుదుచ్చేరికి ఖ్యాతిని తెచ్చిన ఎర్రమట్టి కళ, కుండలు, శిల్పాలను శకటంలో చూపించారు.

# శశిథరూర్‌తో సీపీఎం మంతనాలు

**తిరువనంతపురం:** కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశిథూరూర్ రాజకీయ భవిష్యత్తుపై కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. బీజేపీకి దగ్గరవుతున్నారంటూ సొంత పార్టీ వర్గాల నుంచే ఆయన విమర్శలను ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తనను దూరంగా పెడుతోందనే అసంతృప్తితో శశథరూర్ ఉన్నారనే ఉహాగానాలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేరళ అసెంబ్లీ ఎన్నికలు



దగ్గరపడుతుండటంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకుంటున్నాయి. తాజాగా శశిథరూర్‌తో అధికార వామపక్ష కూటమి చర్చలు జరిపిందనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై వ్యాఖ్యానించేందుకు శిశథూర్ నిరాకరించారు.శశిథరూర్ ప్రస్తుతం లిటరరీ ఫెస్టివల్ కోసం దుబాయ్‌లో ఉన్నారు. సీపీఎం నేతలను కలుసుకున్నట్టు వస్తున్న వార్తలపై మీడియా ఈ సందర్భంగా ఆయనను ప్రశ్నించగా ఆయన సూటి సమాధానం దాటవేశారు. దూబాయ్‌కి విమానంలో వెళుతుండగా తాను ఈ వార్తలను చూశానని, ఇలాంటి అంశాలపై విదేశాల్లో ఉన్నప్పుడు మాట్లాడటం సరికాదని ఆయన జవాబిచ్చారు.కొచ్చిలో ఇటీవల జరిగిన పార్టీ కార్యక్రమంలో రాహుల్ గాంధీ తనను ఏమాత్రం గుర్తించలేదని, పార్టీ నేతలు కూడా తనను పట్టించుకోవడం లేదని శశిథరూర్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నారు. 18 ఏళ్లుగా పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్నానని, పార్లమెంటులో తాను ఏరోజూ పార్టీ విధానాలతో విభేదించలేదని చెబుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే పార్టీతో తనకు అభిప్రాయ బేధాలు ఉన్నాయని, అందుకు తాను కట్టుబడి ఉన్నానని ఇటీవల తెలిపారు.వస్తానంటే స్వాగతిస్తాం: ఎల్డీఎఫ్కాగా, శశిథరూర్‌తో తమ పార్టీ చర్చలు జరిపినట్టు వస్తున్న ఊహాగానాలను ఎల్డీఎఫ్ కన్వీనర్ టీపీ రామకృష్ణన్ తోసిపుచ్చారు. అయితే లెఫ్ట్ ఫ్రంట్ విధానాలకు కట్టుబడే వ్యక్తులు, గ్రూపులు, పార్టీలను తమతో కలుపుకుని వెళ్లేందుకు తాము సిద్ధమేనని చెప్పారు.

# భారత సైనిక శక్తి చాటేలా, రక్షణలో ఆత్మనిర్భరతకు అద్దంపట్టేలా రిపబ్లిక్ పరేడ్- ఈసారి హైలెట్స్ ఇవే!

**దిల్లీ :** భారత సైనిక శక్తి చాటేలా, రక్షణలో ఆత్మనిర్భరతకు ప్రతీకగా ఈసారి జరిగిన గణతంత్ర దినోత్సవ కవాతు నిలిచింది. ఇప్పటి వరకు చూసిన రిపబ్లిక్ డే పరేడ్‌లకు భిన్నంగా, 77వ గణతంత్ర దినోత్సవ కవాతు ప్రత్యేకతను సంతరించుకొన్నది. తొలిసారి భారత సైన్యం ప్రవేశపెట్టిన ఫేజ్‌డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రదర్శించిన త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్ టేబ్లో ఆపరేషన్ సిందూర్, మొదటిసారిగా ప్రజల ముందుకు వచ్చిన హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్ నమూనాలు, ఆటోనమస్ రోబోటిక్ సిస్టమ్స్, స్వార్మ్ డ్రోన్లు ఇలా ఒకటేమిటి ఈ ఏడాది పరేడ్‌లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి.దేశ రక్షణలో భారత్ ఎంత వేగంగా ఆధునికీకరణ దిశగా ముందుకెళ్తుందో, ఆత్మనిర్భర్ భారత్ కల ఎలా నిజమవుతోందో పరేడ్ ఘనంగా చాటిచెప్పింది. సైనిక శక్తి, త్రివిధ దళాల ఐక్యత, సాంస్కృతిక వైభవం ఒకే వేదికపై కలిసిన ఈ వేడుక దేశ ప్రజల్లో నూతనోత్తాజాన్ని నింపింది. దిల్లీలోని కర్తవ్యపథ్ వేదికగా జరిగిన ఈ పరేడ్‌ను కోట్లాది మంది టీవీ, డిజిటల్ వేదికల ద్వారా వీక్షించారు. పరేడ్?కు లెఫ్టినెంట్ జనరల్ భవ్నిష్ కుమార్ నాయకత్వం వహించగా, మేజర్ జనరల్ నవ్రాజ్ ధిల్లన్ రెండో కమాండర్‌గా వ్యవహరించారు. సైనిక బాండ్ల గర్జన, జాతీయ గీతాల నాదం మధ్య ప్రారంభమైన కవాతు దేశభక్తి భావాన్ని ఉప్పొంగించింది. ఫేజ్‌డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్‌ఈ ఏడాది పరేడ్‌లో అత్యంత కీలక ఆకర్షణగా నిలిచింది



ఫేజ్‌డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్. ఇప్పటివరకు ఎప్పుడూ రిపబ్లిక్ డే వేదికపై చూడని విధంగా యుద్ధ భూమిలో జరిగే ప్రతి దశను వరుసగా చూపించే విధానాన్ని భారత సైన్యం తొలిసారి ప్రవేశపెట్టింది. గూఢచర్యం, శత్రు కదలికల గమనించడం, రికానిసెన్స్ నుంచి మొదలై, ప్రధాన దాడి, రక్షణ చర్యలు, మద్దతు వ్యవస్థల వరకూ యుద్ధ క్రమాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆధునిక యుద్ధానికి భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్న సందేశం ఈ ఫార్మాట్ ద్వారా దేశానికి స్పష్టంగా వెళ్లింది.భైరవ్ కమాండోలు- రోబోటిక్ డాగ్స్భైజ్‌డ్ బ్యాటిల్ అరేలో భాగంగా భైరవ్ లైట్ కమాండో బటాలియన్ తొలిసారి పరేడ్‌లో పాల్గొంది. వీరితో పాటు స్పెషల్ ఫోర్సెస్ వాహనాలు, రోబోటిక్ డాగ్స్, అన్?మ్యాన్డ్ గ్రౌండ్ వెహికల్స్ ప్రజలను ఆశ్చర్యపరిచాయి. నిగ్రహ, భైరవ్, భువిరక్ష, కృష్ణ వంటి ఆటోనమస్ సిస్టమ్స్ తొలిసారి ప్రజల ముందుకు రావడం ప్రత్యేకంగా నిలిచింది. యుద్ధ రంగంలో మానవ జోక్యం తగ్గించి, టెక్నాలజీ కీలక పాత్ర పోషించ చూపించాయి. తొలిసారి డ్రోన్ శక్తి మహాప్రదర్శనస్వార్మ్ డ్రోన్లు, టెథర్డ్ డ్రోన్లు, హైబ్రిడ్ యూఏవీలు, లోయిటరింగ్ మునిషన్స్ డ్రోన్ శక్తిని ఈ స్థాయిలో ఒకేసారి ప్రజల ముందు ప్రదర్శిం చడం ఇదే తొలిసారి. హరోప్, మినీ హార్పీ, స్కై స్ట్రైకర్, పీస్ కీపర్ వంటి లోయిటరి ంగ్ ఆయుధాలు యుద్ధ రంగంలో గేమ్ ఛేంజర్‌గా మారుతు న్నాయన్న విషయాన్ని ఈ ప్రదర్శన తెలియజేసింది. మొత్తానికి, ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ కవాతు మొదటిసారి అనే మాటకు అర్థం చెప్పింది. సైనిక రంగంలో సాంకేతిక విప్లవం, త్రిసేవల ఐక్యత, స్వదేశీ శక్తి, సాంస్కృతిక వైభవం అన్నింటినీ ఒకే వేదికపై చూపించిన ఈ పరేడ్ భారత చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోయింది. భవిష్యత్ యుద్ధాలకు భారత్ సిద్ధమైం దన్న గట్టి సందేశంతో ప్రపంచానికి భారత శక్తిని చాటిచెప్పిన కవాతు, దేశ ప్రజల్లో అపూర్వ విశ్వాసాన్ని నింపుతూ జరిగింది.

# రిపబ్లిక్ డే వేడుకల్లో గుండెపోటుతో ఎస్ఐ కన్నుమూత

**ఉస్మానాబాద్:** మహారాష్ట్రలోని ధరాశివ్ జిల్లాలో రిపబ్లిక్ వేడుకల సందర్భంగా సోమవారంనాడు విషాద ఘటన చోటుచేసుకుంది. జెండా ఆవిష్కరణ జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ జాదవ్ గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సిబ్బంది ఆయనను ఆసుపత్రికి తరలిస్తుం డగా కన్నుమూశారు. ఈ



ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ధరాశివ్ జిల్లా ఉమర్గా టౌన్‌లో గణతంత్ర వేడుకలు జరుగుతుండగా మోహన్ జాదవ్ గుండెపోటుతో కన్నుమూసినట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. జాతీయపతాకానికి అధికారులు, సిబ్బందితో కలిసి వందనం చేస్తుండగా అకస్మాత్తుగా ఆయన గుండెపోటుతో వెనక్కి పడిపోయారని, దీంతో తలకు తీవ్రగాయమైందని తెలిపింది. వెంటనే సిబ్బంది ఆయనను ఉమర్గాలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని పేర్కొంది. గుండెపోటుతో ఆయన మరణించినట్టు ప్రాథమిక సమాచారంలో వెల్లడైనప్పటికీ మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# రిపబ్లిక్ డే వేళ 10,000 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం- పోలీసుల హై అలర్ట్

**రాజస్థాన్:** గణతంత్ర దినోత్సం వేళ రాజస్థాన్‌లో భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగౌర్ జిల్లాలోని హర్సౌర్ గ్రామంలో ఆదివారం రాత్రి దాదాపు పదివేల కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాటితోపాటు డిటోనేటర్లు ఫ్యూజ్ వైర్లను కూడా సీజ్ చేశారు.భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. 187 బస్తాల్లో 9,550 కేజీల అమ్మోనియం నైట్రేట్?ను గుర్తించి సీజ్? చేశారు. దీంతో పాటు 9 కార్టన్ల డిటోనేటర్లు, 12 కార్టన్లు, 15 ప్యాకెట్ల నీలిరంగు ఫ్యూజ్ వైర్, ఐదు ప్యాకెట్ల ఎరుపు రంగు ఫ్యూజ్ వైర్?లు సీజ్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో సులేమాన్ ఖాన్ అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.గతకొన్ని రోజులుగా జిల్లాలో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేయడం, అమ్మడం, నిల్వ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి తమకు సమాచారం వచ్చిందని నాగౌర్ ఎస్?పీ మృదల్ కచావా తెలిపారు. 'హార్సౌర్? ప్రాంతంలో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు ఉన్నట్లు సమాచారం రావడంతో ఆదివారం ఆపరేషన్?ను నిర్వహించాం. అదనపు పోలీస్ సూపరిటెండెంట్ పర్యవేక్షలో ప్లాన్ ప్రకారం ఆ స్థావరంపై దాడి చేశాం. నిందితుడు సులేమాన్‌ను అరెస్ట్ చేశాం. మొత్తం 10,000 కిలోగ్రాముల అమ్మోనియం నైట్రేట్‌ను స్వాధీనం చేసుకున్నాం. పెద్ద మొత్తంలో డిటోనేటర్లు, డిటోనేటింగ్ వైర్, మైనింగ్ సంబంధిత బ్లాస్టింగ్‌కు ఉపయోగించే ఇతర పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నాం' అని ఎస్పీ మృదల్ కచావా తెలిపారు.నిందితుడిపై గతంలో 3 క్రిమినల్ కేసులునిందితుడు



సులేమాన్ ఖాన్‌పై గతంలో మూడు క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడిని విచారిస్తున్నట్లు చెప్పారు. ఆ పేలుడు పదార్థాలను ఎక్కడినుంచి సేకరించారు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగించాల నుకునా రా తదితర వివరాలను రాబట్టే దిశగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. గణతంత్ర దినోత్సం ముందు భారీగా పేలుడు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది.నూతన సంవత్సరం సమయంలోనూరాజస్థాన్‌లో నూతన సంవత్సరం వేళ కూడా పెద్దఎత్తున పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. ఓ కారులో 150కిలోల అమ్మోనియం నైట్రేట్ ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓ కారులో నిందితుడు పేలుడు పదార్థాలు తరలిస్తున్నట్లు టోంక్ జిల్లా పోలీసులకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ క్రమంలోనే బరోని పోలీస్ స్టేషన పరిధిలో ఓ అనుమానాస్పద కారులో తనిఖీలు నిర్వహించారు. వాహనంలో యూరియా సంచుల్లో 150 కిలోల అమ్మోనియం నైట్రేట్ నింపి ఉంచినట్లు గుర్తించారు. అదేవిధంగా 200 కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల (1,100 మీటర్లు) సేఫ్టీ ఫ్యూజ్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారిని బూందీ జిల్లాకు చెందిన సురేంద్ర పట్వా, సురేంద్ర మోచీలుగా గుర్తించారు. ఈ పేలుడు పదార్థాలను బూందీ నుంచి టోంక్?కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.దిల్లీలో పేలుడు ఘటనలోనూ అమ్మోనియం నైట్రేట్‌గతేడాది దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన దిల్లీలో ఎర్రకోట పేలుడు ఘటనలో కూడా అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగించారు. ఆ పేలుడులో రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్‌తో పాటు పెట్రోలియం, ఇతర పదార్థాలు వాడినట్లు తెలిసింది. ఆ ఘటన తర్వాత జమ్మూకశ్మీర్, హరియాణ, ఉత్తర్‌ప్రదేశ్, దిల్లీలో కేంద్ర ఏజెన్సీలు చేపట్టిన ఆపరేషన్?లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ లాంటి పేలుడు పదార్థాలను సుమారు 2,900 కిలోల దాకా స్వాధీనం చేసుకున్నారు. ఇక రాజస్థాన్‌లో దొరికిన పేలుడు పదార్థాలు కూడా అమ్మోనియం నైట్రేట్ కావడంతో ఆందోళన కలిగిస్తోంది. పేలుడు పదార్థాలతో భారీ సంఖ్యలో డిటోనేటర్లు, ఫ్యూజ్ వైర్లను కూడా ఉన్నాయి.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్‌గా ఆపరేషన్ సిందూర్ శకటం

**న్యూఢిల్లీ:** భారత దేశ 77వ రిపబ్లిక్ డే పరేడలో 'ఆపరేషన్ సిందూర్' శకటం ప్రత్యేకంగా ఆకట్టుకున్నది. దేశ త్రివిధ దళాల సంయుక్త శక్తి సామర్థ్యాలను ఇది ప్రతిబింబించింది. ఆపరేషన్‌సిందూర్‌లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలు ఎలా ఐక్యంగా పనిచేశాయో ఈ శకటం ద్వారా ప్రదర్శించారు. క్షిపణులు, ట్యాంకులు, ఇంటిగ్రేటెడ్ కమాండ్




సెంటర్ ప్రతిరూపాలతో దీనిని తీర్చిది ద్దారు. బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణులు, ఆకాశ్ వైమానిక రక్షణ వ్యవస్థలు, సుదర్శన చక్రగా అభివర్ణించే ఎస్-400 యూనిట్ల ప్రతిరూపాలను ప్రదర్శించారు. పెరుగుతున్న భద్రతా సవాళ్ల మధ్య సైనికపరంగా దేశ సంసిద్ధతపై స్పష్టమైన సందేశాన్ని ఇది ఇచ్చింది. దేశ సైనిక బలగాల ఉమ్మడి యుద్ధ సామర్థ్యాన్ని ఆపరేషన్ సిందూర్ శకటం చాటింది.కాగా, గత ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్?లో జరిగిన ఉగ్రదాడిలో పర్యాటకులతో సహా 26 మంది మరణించారు. దీనికి ప్రతికారంగా గత ఏడాది మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సైనిక చర్యను భారత్? చేపట్టింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)తో పాటు పాకిస్థాన్ సరిహద్దులోని ఉగ్రవాద శిబిరాలను భారత త్రివిధ దళాలు ధ్వంసం చేశాయి. వంద మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.మరోవైపు ఈ సందర్భంగా పాక్ సైన్యం కవ్వింపులకు దిగింది. భారత సైనిక దళాలు ధీటుగా జవాబిచ్చాయి. పాక్‌కు చెందిన కీలక ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశాయి. దీంతో గత ఏడాది మే 10న పాకిస్థాన్ ఆర్మీ కాళ్లబేరానికి వచ్చింది. భారత్‌తో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నది.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో.. ఎయిర్‌ఫోర్స్ 'సిందూర్ ఫార్మేషన్

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక దళం తన సత్తా చాటింది. ఈ నేపథ్యంలో రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా మరోసారి తన శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించింది. రఫేల్, మిగ్-29, ఎస్‌యూ-30 యుద్ధ విమానాలు 'ఆపరేషన్ సిందూర్ ఫార్మేషన్‌తో ఆకట్టుకున్నాయి. వైమానిక విన్యాసాల్లో 16 యుద్ధ విమానాలు, నాలుగు రవాణా విమానాలు, తొమ్మిది హెలికాప్టర్లు పాల్గొన్నాయి. వీటిలో రఫేల్, ఎస్‌యూ-30 ఎంకెఐ, మిగ్-29, జాగ్వార్ విమానాలు ప్రత్యేక విన్యాసాలు నిర్వహించాయి. వ్యూహాత్మక సీ-130, సి-295, భారత నావికాదళానికి చెందిన పీ-8ఐ యుద్ధ విమానాలు కూడా తమ శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించాయి.కాగా, రిపబ్లిక్ డే ఎయిర్ షోలో అర్జున్, వజ్రాంగ్, వరుణ్, విజయ్ ఫార్మేషన్లతో యుద్ధ విమానాలు ఆకట్టుకున్నాయి. రెండు రఫేల్ జెట్‌లు, రెండు మిగ్-29లు, రెండు ఎస్‌యూ-30లు, ఒక జాగ్వార్ విమానంతో కూడిన 'స్పియర్‌హెడ్' ఫార్మేషన్ ప్రత్యేకత చాటుకున్నది. ఆపరేషన్? సిందూర్? ఫార్మేషన్‌కు ఇది ప్రతీకగా నిలిచింది. విక్, త్రిశూల్, వెర్టికల్ చార్లీ వంటి విన్యాసాలను కూడా చేశాయి. ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ 'ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రత్యేకంగా ప్రదర్శించింది.మరోవైపు వైమానిక దళ బృందం కవాతు కూడా ఎంతో ఆకట్టుకున్నది. నలుగురు అధికారులు, 144 మంది వైమానికులు పాల్గొన్నారు. స్క్వాడ్రన్ లీడర్ జగదీష్ కుమార్ ఈ బృందానికి కమాండర్‌గా వ్యవహరించారు. స్క్వాడ్రన్ లీడర్ నికితా చౌదరి, ఫ్లైట్ లెఫ్టినెంట్ ప్రఖర్ చంద్రకర్, ఫ్లైట్ లెఫ్టినెంట్ దినేష్ కూడా పరేడ్‌లో పాల్గొన్నారు.

## ఆర్ఐ జయకృష్ణ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు




**రేణిగుంట జనవరి 26**రేణిగుంట మండలం చెందిన ఆర్ఐ జయ కృష్ణ విధి నిర్వహణలో ఉత్తమ సేవ ప్రతిభ కనబరిచినందుకు గ్రామ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతిలోని పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఆయన గౌరవాన్ని స్వీకరించాడు ప్రజాసేవలో అంకితభావం బాధ్యతాయుతమైన విధులు నిర్వహణకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది

## మందకృష్ణ మాదిగ అన్నగారి సైనికులు తయారు చేయడమే మా లక్ష్యం



**తాడపత్రి జనవరి 26** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు అనంతపురం టౌన్ రాణి నగర్ ఎంఆర్పిఎస్ నూతన నిర్మాణ కమిటీ అనంతపురం టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సాకే నాగార్జున మాదిగ ( డిగ్రీ స్టూడెంట్స్ )ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది బాణాసి శీను మాదిగ యువసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు బండారు చంద్ర మాదిగ అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పెద్దిరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగభూషణ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అనంతపురం టౌన్ రాణి నగర్ లో ఎం ఎస్ పి యువ నాయకులు చదువుకున్న స్టూడెంట్స్ లు పెద్ద ఎత్తున పాల్గొని మందకృష్ణ మాదిగ అన్నగారి ఆధ్వర్యంలో అనంతపురం టౌన్ ప్రతి కాలనీలో తిరుగుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బలవపేతం చేస్తూ చదువుకున్న నూతన యువ నాయకుడు ప్రోత్సహిస్తూ ఈరోజు రాణి నగర్ అనంతపురం టౌన్ ఎంఆర్పిఎస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది సాకే నాగార్జున మాదిగ అనంతపురం టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు (డిగ్రీ స్టూడెంట్స్) ఓం ప్రకాష్ మాదిగ డిగ్రీ స్టూడెంట్స్ గణేష్ మాదిగ డిగ్రీ స్టూడెంట్స్ విష్ణు మాదిగ డిగ్రీ స్టూడెంట్స్ ఆది మాదిగ ఇంటర్ స్టూడెంట్స్ రఘు మాదిగ ఇంటర్ స్టూడెంట్స్ ఎంఆర్పిఎస్ యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

## చిల్ల కొండయ్య పల్లిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**పిల్లలతో కలిసి జెండా ఆవిష్కరించిన సాకే కుళ్లాయప్ప**





**అనంతపురం :** ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిమర్రి మండలం చిల్ల కొండాయపల్లి గ్రామం ఎస్సీ కాలనీలోని ఆర్డిటి స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం ఆంధ్ర--కర్ణాటక వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఫ్లాగ్ హోస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం ఇప్పటికే 77 గణతంత్ర దినోత్సవాలను జరుపుకుంటున్నప్పటికీ రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు చదువు, ఉద్యోగాలు, హక్కులు, గౌరవం పొందగలుగుతున్నాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తమ జీవితంలో అమలు చేసే రోజుగా మారాలని ఆయన సూచించారు. పిల్లలు రాజ్యాంగాన్ని తెలుసుకుని చదువుతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

## కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-- మహాత్మునికి నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**





**తిరుపతి,** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో 77వ గణతంత్ర్య దినోత్స వ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ బి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ వేడుకలకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. జాతిపతి మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన తరువాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అక్కడకు చేరుకున్న వేద పాఠశాల పిల్లలతో పాటు క్రీడా మైదానంలోని క్రీడాకారులు, వాకర్స్‌కు స్వీట్లు పంపిణీ చేశారు. అతిపెద్ద జాతీయ జెండాకు వందనం సమర్పించి స్వాతంత్ర్యోద్యమంలో అశువులు బాసిన మహాత్ముల పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల గురువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగపాలెం మండలం పుప్పాల వారి గూడెం గ్రామాన





**తిరుపతి,** పుప్పల వారి గూడెం గ్రామానికి చెందిన వెంకన్న బాబు తల్లి గారైన ఓబిళ్ళలనే ని. సీతామహాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు చింతలపూడి శాసనసభ్యులుసొంగా రోషన్ కుమార్ కోటమి నాయకులు సీతామహాలక్ష్మికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసిన పులివర్తి సుధా రెడ్డి.....

**పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఓబులుశెట్టివారి పల్లి గ్రామస్తులు,మహిళలు....**





**చంద్రగిరి,జనవరి26** జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఓబులుశెట్టివారి పల్లి గ్రామంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి,టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి చేతుల మీదుగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు.గ్రామస్తులు,మహిళలు,విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికారు.జాతిపిత మహాత్మాగాంధి,జవహర్‌లాల్ నెహ్రూ మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతీయ గీతాలాపన చేసి గౌరవ వందనం సమర్పించారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు విచ్చేసిన అధికారులకు,సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.త్రివర్ణ పతాకంలోని ముఖ్యాంశాలను విద్యార్థిని,విద్యార్థులకు తెలియపరి చాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉన్నదని పేర్కొన్నారు .విద్యార్థిని,విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని,పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు.ఆట,పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనం తరం విద్యార్థులకు,విచ్చేసిన వారికి మిఠాయిలు పంచిపెట్టారు. పాకాల పోలీస్ స్టేషన్ లో సి.ఐ సుదర్శన్ ప్రసాద్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు.పాకాల ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ వాసుదేవరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు.అలాగే తాసిల్దార్ కార్యాలయంలో సంతోష్ సాయి,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ రహంతుల్లా త్రివర్ణ పథకా విష్కరణ చేసారు.పాకాల మండలంలో ఉన్న సచివాలయాల లో,పంచాయతీ కార్యాలయాలలో,అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో,అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ప్రాథమిక పాఠశాలలో,వివిధ చర్చలలో,ముస్లిం దర్గా మైదానాల వద్ద త్రివర్ణ ప్రతాకావిష్కరణ చేసారు.

## చెర్లోపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మారమ్మ విగ్రహ ప్రతిష్ట

**-ఎల్లమ్మ రాజు కట్టపై కొలువుదీరిన తల్లి.. భక్తిశ్రద్ధలతో వేడుకలు**
**-మొక్కులు చెల్లించిన భక్తులు: గ్రామంలో పండుగ వాతావరణం**
**-శాంతి సౌభాగ్యాల కోసం గ్రామ దేవతల ఆరాధన: వేమన యోజన సంఘం**



**చిట్వేలి, జనవరి 26:** మండలంలోని చెర్లోపల్లి గ్రామ పరిధిలో గల ఎల్లమ్మ రాజు కట్టపై వెలిసిన శ్రీ కట్ట మారమ్మ తల్లివిగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. వేమన యోజన సంఘం, ధర్మ నిధి ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

-శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట:
ఈ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం నుంచే వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం, జలాధివాసం వంటి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మారమ్మ తల్లి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

-భక్తుల కోలాహలం – నైవేద్యాల సమర్పణ:
విగ్రహ ప్రతిష్ట పూర్తయిన తర్వాత భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కోడిపుంజులను సమర్పించడంతో పాటు, మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగుపాలు వండి, నైవేద్యాలను నివేదించారు. ప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

-ఐక్యతకు ప్రతీక:ఈ సందర్భంగా వేమన యోజన సంఘం మరియు ధర్మ నిధి ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆరాధన ద్వారా గ్రామంలో శాంతి, సౌభాగ్యం మరియు ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన గ్రామ పెద్దలను,యువకులను వారు అభినందించారు. మంగళవాయిద్యాలు, భక్తి సంకీర్తనల నడుమ ఈ వేడుక ముగిసింది.

## చిట్వేలులో తీరని విషాదం: గుంజినేరులో మునిగి ఇద్దరు మృతి

**-బాలుడిని కాపాడబోయి మరొకరు మృత్యువాత.. పుట్టెంటుకుల వేడుకలో మిగిలిన శోకం**
**-తిరుపతికి చెందిన షేక్ ఆసీస్, షేక్ నూరుల్లా జలసమాధి**
**-దర్గాలో వేడుక ముగించుకుని వెళ్తుండగా కాటేసిన కాలం**



**చిట్వేలు, జనవరి 26:** పుట్టెంటుకుల వేడుకల కోసం వచ్చి, సంతోషంగా తిరిగి వెళ్లాల్సిన ఆ కుటుంబంలో గుంజినేరు పెను విషాదాన్ని నింపింది. చిట్వేలు పట్టణంలోని నయారా పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న గుంజినేరు ప్రవాహంలో మునిగి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. -

దర్గాలో వేడుక – నదిలో ప్రమాదం:
తిరుపతి నెహ్రూ నగర్?కు చెందిన షేక్ ఆఫ్రిద్ (30) తన కుమార్తె పుట్టెంటుకుల మొక్కు తీర్చుకోవడానికి గత శుక్రవారం తన బంధువులతో కలిసి చిట్వేలు దర్గాకు వచ్చారు. ఆదివారం వేడుకలు ముగించుకుని సోమవారం తిరిగి వెళ్లాల్సి ఉండగా, సాయంత్రం 4 గంటల సమయంలో కుటుంబంలోని 9 మంది సభ్యులు స్నానాల కోసం గుంజినేరు వద్దకు వెళ్లారు.

-ప్రాణాలు తీసిన సాహసం:
నదిలో దిగిన వారిలో షేక్ ఆసీస్ (14) అనే బాలుడు నీటి ఉధృతికి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా, అతడిని కాపాడేందుకు షేక్ నూరుల్లా తెగించి నీటిలోకి దిగారు. దురదృష్టవశాత్తు నూరుల్లాకు ఈత రాకపోవడంతో, ఇరువురు నీటిలో మునిగి ఊపిరాడక ప్రాణాలు విడిచారు.

-కన్నీరుమున్నీరవుతున్న బంధువులు:
కళ్లముందే ఇద్దరు వ్యక్తులు నీటిలో మునిగిపోవడంతో మిగిలిన బంధువుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు. వేడుకల కోసం వచ్చి శవాలై తిరిగి వెళ్తుండటంతో తిరుపతిలోని వారి నివాస ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామసముద్రం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రామసముద్రం, జనవరి 26** రామసముద్రం మండలంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారుల,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన ఆలపించి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా మనమంతా ప్రాథమిక హక్కులు, విధులను, చట్టాలను గౌరవించి దేశ అభివృద్ధికి పాటుపడాలని, అలాగే రాజ్యాంగాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ,రెవెన్యూ సిబ్బంది, ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో గపూర్,ఎంపిపి రమణారెడ్డి, జడ్పీటీసీ రామ చంద్రారెడ్డి, ఎంఈఓ హేమలత,డాక్టర్ ప్రత్యూష,ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి, ఏఎస్సై హిమాచలపతి, పోలీస్ సిబ్బంది ,ఏపీమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్,ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ చిట్టి బాబు,హెచ్ ఎం లు చిట్టి బాబు,తూర్పుపాఠశాల హేమలత, వెంకటా చలపతిరాజు వెంకటరమణ నాయుడు,నాగరాజు మస్తాన్ బీ,రెవిన్యూ ,సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు సిఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ నగర్లో 208 బూత్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు మరియు బూత్





**తాడపత్రి జనవరి 26**అధ్యక్షులు మీసాల రామ్ నాథలి గారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బౌద్దిక్ ప్రముఖ్ నరేష్ కుమార్ రెడ్డి గారు హాజరై జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగినది..అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశం పట్ల బాధ్యత కలిగి ఉండి తమవంతుగా దేశ సేవ చేయాలని పిలుపునివ్వడం జరిగింది..ముఖ్యంగా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తమ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటాలని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతవరకు తగ్గించాలని సూచించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ కన్వీనర్ రంగనాథరెడ్డి, రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వై రామాంజనేయులు,యువమోర్చా మాజీ రాష్ట్ర నాయకులు పృథ్వినాథరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు జూటూరు ఓబిరెడ్డి, వెంకట సుబ్బయ్య,కృష్ణ మెహన్, అట్లా రాజశేఖర్ రెడ్డి,అమరవాణి, భాను, జమాల్,వంశీ,జిలాని,ఈశ్వరయ్య, బ్రహ్మయ్య, ఆనంద్ రెడ్డి,అంజి,భాష, ఆవులసురేష్,రంగా, సంజీవ రెడ్డి,అమరావతి, విజయలక్ష్మి,ఆనంద్ రావు,చిప్పల లక్ష్మి,వరలక్ష్మి, మందాల శివ, జింకా మహేష్,బాలరశీగడు, ఈశ్వరరాజు,భాస్కర్, దేవర రాము,బాలు,పవన్,మారుతీ, చరణ్ తేజ, లక్ష్మీనారాయణ శ్రీరంగయ్య, నాగరాజు, సుబ్బారాయుడు, మధు, నాగన్న, చిన్న పెద్దన్న, వెంకటేష్,సంజీవ,రంగనాథ్, గంగరాజు,కంభగిరి,దగ్గురాజ,కుర్మయ్య, చిన్న బొజ్జన్న, పెద్ద పెద్దన్న,అరుణ్ కుమార్, అశోక్,భవన నిర్మాణ కార్మికులు మరియు పెద్ద ఎత్తున వార్డ్ ప్రజలు పాల్గొన్నారు..

# ఉప్పరపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జండా వందనం చేస్తున్న జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య**



**సిద్ధవటం,జనవరి 26** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం 77వ. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య జాతీయ జెండాను ఎగరవేసి జండా వందనం చేశారు. ఈ సందర్భంగా రాటాల రామయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుంచి భారతదేశ స్వాతంత్ర్యం పొంది గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందన్నారు. స్వాతంత్రోద్యమంలో వీరుల త్యాగాలను వారి ఆశయాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎస్ఐ గా పెనుగంచిప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ అర్జున్

**ఆనందంలో పెనుగంచిప్రోలు పోలీస్ సిబ్బంది**




**ఎన్టీఆర్ జిల్లా :** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎస్ఐ లకు అవార్డులు ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచిప్రోలు మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పని చేస్తున్న ఎం.ఎస్. కే అర్జున్ కు ఉత్తమ ఎస్సైగా ఎన్నిక అయ్యారు. పలు దొంగతనాల కేసుల్లో ఆస్తుల సంరక్షణలో వందకు వందశాతం ఎస్సై కే.అర్జున్ ప్రతిభ కనబరచారాని సి పి రాజశేఖర్ బాబు కొనియాడారు. ఈరోజు జరిగిన వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా మరియు విజయవాడ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ బాబు చేతుల మీదగా ఈ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రముఖులు విద్యావంతులు పలు సంఘాల నేతలు ఎస్సై అర్జున్ అభినందిస్తున్నారు. అవార్డు రావడం కోసం ఎంతో కృషి చేశారు అంటూ కొనియాడుతున్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**స్వాతంత్ర సమర యోధుల సంతనానికి సన్మానం చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి**



**దేవీపట్నం :** దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకోవటం శుభప్రదం అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం గణ తంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలపై వివరించారు. అలాగే రంపచోడవరం నియోజకవర్గం వ్యాప్తంగా అమలు చేస్తున్న పనులు, పురోభివృద్ధి పనులపై వివరించారు. అలాగే వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు. పోలీస్ శాఖ వారు నిర్వహించిన పెరేడ్ కార్యక్రమాన్ని వీక్షించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. అలాగే స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులను సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, AMC చైర్మన్ లోతా లక్ష్మణ రావు, APIIC డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, AMC వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మొల్లేరు సొసైటీ చైర్మన్ పాము అర్జున్,సీనియర్ నాయకులు గణజాల తాతారావు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర వేడుకలు



**ఏలూరు జిల్లా :** మండల ప్రజా పరిషత్ కార్యక్రమం లింగపాలెం నందు సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనం నిర్వహించుట జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ సుందరి గారు ఎంపిడిఓ ఇంచార్జ్ కళ్యాణి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎం ఈ ఒ 1 దుర్గారావు ఎం ఈ ఒ 2 రవీంద్ర గారు ాజూఎ గారు మరియు వారి సిబ్బంది లింగపాలెం ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు బాల బాలికలు పాల్గొనారు ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఓ సుందరి గారు, వీవశీ 1 దుర్గా రావు వీవశీ 2 రవీంద్ర గారు మన దేశ స్వాతంత్రం పోరాటం గురించి మన దేశ పౌరుల త్యాగాల గురించి మన రాజ్యాంగం గొప్పతనం గురించి కార్యక్రమంలో వివరించి మన హక్కులతో సాధించుకోవడానికి ఎంతగా కోరుకుంటామో మన బాధ్యతలను నిర్వారించుటకు అంతే దృడ నిశ్చియంతో మన భాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు విలువైన ఉత్తమ సేవలు అందించి మన దేశాన్ని అభివృద్ధి పధంలో ఉంచలని, స్వచ్ఛ ఆంధ్రా మరియు స్వర్ణ ఆంధ్రగా మన గ్రామాలను ఉంచాలని తెలియజేసియున్నారు.

## ఏలూరు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయసంస్థ - ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "77 వ" గణతంత్రదినోత్సవం (రిపబ్లిక్ డే) ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.





**ఏలూరు,జనవరి 26.**ఈ కార్యక్రమం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి ఎమ్. శేఖర్ బాబు ఆధ్వర్యన జరిగినది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప.గో. జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్ జుత్తుగ.నాగరాజు ముఖ్యఅతిథి గాపాల్గొన్నారు.ముందుగా స్వాతంత్ర్యసమర యోధులు, భారతదేశానికి స్వాతంత్ర్యం ను అందించిన మహనీయులు, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మరియు జాతిపిత ˇమహాత్మా గాంధీజీ చిత్రపటంలకు పూలలు మాలవేసి గ్రంథాలయ చైర్మన్ నివాళులర్పించారు.తదుపరి చిన్నారులు, విద్యార్థులతో వందేమాతరం గీతాలాపన చేయించారు. తదుపరి కార్యదర్శి శేఖర్ బాబు జాతీయ పతాకావిష్కరణ చేసినారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ స్వీట్స్ పంచిపెట్టారు.చైర్మన్ మరియు కార్యదర్శి పాల్గొన్న వారందరికీ గణతంత్రదినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. జనగణమనతోకార్యక్రమం ఘనంగా ముగిసింది.

# రేణిగుంట కూడలి వద్ద మహాత్మా గాంధీ విగ్రహం పూలమాలవేసి నివాళులర్పించారు



**రేణిగుంట జనవరి 26:**క్లస్టర్ ఇంచార్జ్ డి .పుష్పనాదం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ షేక్. నవాబ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన డి. పుష్ప నాదం (డిపి) మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, గ్రామీణ అభివృద్ధికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జెండాను ఎగురవేశారు. విధి నిర్వహణలో రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.ప్రాంగణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పౌరుల రక్షణకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. గణతంత్ర వేడుకలు మిన్నంటాయి. ఆవిష్కరణ జరిగింది.ఆస్తుల రక్షణ, ప్రయాణికుల భద్రతలో చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ డి. పుష్ప నాదం, డిపి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. నవాబ్, టిడిపి యువ నాయకులు విద్యాసాగర్, శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు షేక్. అఫ్రూజ్, ఏలుమలై తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి వారి ప్రకటన అన్న వారియర్స్ టీం తాడిపత్రి

**తాడపత్రి జనవరి 26**భారత దేశ ప్రజానీకానికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఈరోజు 26-1-2026 తారీకునతాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంపీపుల్లయ్యమాదిగ మరియు ఎమ్మార్పీఎస్సీనియర్ నాయకులు రాజారత్నం మాదిగ ఇరువురు కలసి అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం బస్టాండ్ సర్కిల్ నందు ఉన్న భారతరత్న అవార్డు గ్రహీత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది ఈరోజు భారత దేశమంతటా కులమతాలకు అతీతంగా గణతంత్ర దినోత్సవాన్ని ఇంత గొప్పగా జరుపుకుంటున్నామంటే కారణం ప్రపంచ మేధావి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కమిటీ సభ్యులతో కలిసి 1947 సంవత్సరం నుంచి 1949వ సంవత్సరం వరకు అనగా రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తనుచదువుకున్న మేధస్సుతో కమిటీ సభ్యుల ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని అహనిర్చలు కష్టపడి భారతదేశంలో నివసించే అన్ని కులాల మతాల వారికి స్వేచ్ఛ హక్కు స్వతంత్రంతో కూడిన, అదేవిధంగా మన దేశ మహిళలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి భారతదేశాన్ని పరిపాలించే



హక్కును అదేవిధంగా భారతదేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి ఎస్స, ఎస్టీ,బీసీ ,మైనార్టీ లు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా, మరియు ప్రపంచ దేశాలలో కల్లా అత్యంత ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి గుర్తింపు తీసుకొచ్చే విధంగా రచించిన భారత రాజ్యాంగాన్ని 1950 సంవత్సరం జనవరి 24న రాజ్యాంగ చివరి సమావేశంలో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారితో సహా రాజ్యాంగ సభ సభ్యులు అందరూ రాజ్యాంగంపై సంతకాలు చేసి 1950 సంవత్సరం జనవరి 26వ తారీఖున ప్రపంచ మేధావి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజే ఈ గణతంత్ర దినోత్సవం అని కొనియాడడం జరిగింది మీ. ఎంపీ పుల్లయ్య



మాదిగతాడిపత్రి నియోజకవర్గంఎమ్మార్పీఎస్సీనియర్ నాయకులు పి రాజారత్నం మాదిగ తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్సీనియర్ నాయకులు

# ప్రధాని ప్రశంసలందుకున్న రాయదుర్గం నగరవనం

**కష్టానికి తగిన గుర్తింపని ఎమ్మెల్యే కాలవ హర్షం**
**ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు**

**రాయదుర్గం జనవరి 26**"మన్ కీ బాత్" లో ప్రధాని నరేంద్ర మోడీ రాయదుర్గం నగరవనాన్ని ప్రశంసించటం పట్ల ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్త పరిచారు. తమ శ్రమకు తగిన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గ కూటమి నాయకులు మీడియా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులతో కలసి సోమవారం ఆయన రాయదుర్గం నగరవనాన్ని సందర్శించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... 2026 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన తొలి "మన్ కీ బాత్" కార్యక్రమంలో అనంతపురం జిల్లాలో జల సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ...రాయదుర్గం నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలిచిందని, నగరవణాన్ని ఉద్దేశిస్తూ ప్రశంసించడం మనందరికీ గర్వకారణమన్నారు. అనంతపురం జిల్లా ప్రజల పక్షాన, కూటమి పార్టీల పక్షాన ప్రధానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో 2014-19 మధ్యన తన విజ్ఞప్తి మేరకు అప్పటి అటవీ శాఖ మంత్రి బొజ్జల గోపాలకృష్ణరెడ్డి రాయదుర్గం నగరవణాన్ని మంజూరు చేశారన్నారు. 50 హెక్టార్ల విస్తీర్ణంలో దీన్ని అభివృద్ధి చేయటానికి అనుమతులు ఇచ్చారన్నారు.జల సంరక్షణ కార్యక్రమాలు, పట్టణ ప్రజలకు వినోదాన్ని పరిచే కార్యక్రమాలు, చిన్న పిల్లల ఆడుకోవడానికి తగిన వసతులు కల్పిస్తామన్నారు. భవిష్యత్తులో ఇక్కడ వసతి కూడా కల్పించాలన్నది తన సంకల్ప



మని త్వరలోనే దాన్ని కూడా నెరవేరుస్తామన్నారు. పర్యావరణ హితాన్ని కోరుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అట్లాగే పచ్చదనాన్ని పెంచడానికి నిర్విరామంగా కృషి చేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ నగరవణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. 2014 - 19 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంచడానికి భూగర్భ జలాల సంరక్షణకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల పంటకుంటలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోగా అందులో ఆరు లక్షల పంట కుంటలు అనంతపురం జిల్లాలోనే నిర్మించడం జరిగిందన్నారు. దాదాపు రూ.213 కోట్లు జిల్లాలో జల సంరక్షణ కోసం ఉపాధి హామీ నిధులను ఖర్చు పెట్టినట్లు వివరించారు. వాటితో 30వేలకు పైగా నీటి సంరక్షణ స్ట్రక్చర్స్ నిర్మించామని దాంతో నేడు జిల్లాలో 10.56 మీటర్ల లోతులో భూగర్భ జలం లభ్యమవుతున్నాయన్నారు. అయితే వర్షాకాలంలో ఐదు మీటర్ల లోతులో, ఎండా కాలమైతే ఎనిమిది మీటర్ల లోతులో నీరు లభ్యమయ్యేలా ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని వివరించారు. ఆయన ఆశయానికి



అనుగుణంగా పనులు వేగంగా జరుగుతుండగా... 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి భూగర్భ జలాల గురించి పట్టించుకోక పోవడంతో పచ్చదనము కనుమరుగైపోయిందని ఆందోళన వ్యక్తపరిచారు.చంద్రబాబు నాయకత్వంలో ఏడాదిన్నర కిందట ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మళ్లీ పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ పనులను వేగవంతం చేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శనంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి పార్టీల నాయకులందరూ కలసికట్టుగా పని చేస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, బిజెపి నాయకులు వసుంధర దేవి, ఆంబోజి రావ్, హీరోజి రావ్, బుదురు తిప్పేస్వమి, రావుత్ రాజశేఖర్, ఎల్లప్ప, భలే శంకర్, ఇనాయత్,తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేల్ మండల కేంద్రంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీడీపీ మండల కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమాలు**
**మహాత్మా గాంధీజీ, డా.బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటాలకు ఘన నివాళులు**
**కార్యక్రమానికి హాజరైన మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన నాగార్జున నాయుడు**

**చిట్వేల్ జనవరి 26** చిట్వేల్ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పతాక ఆవిష్కరణ అనంతరం భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు మహాత్మా గాంధీజీ, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి సేవలను స్మరించుకుంటూ దేశానికి వారు అందించిన త్యాగాలను ఈ



సందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో టీడీపీ కార్యాలయం మారుమ్రోగింది.ఈ సందర్భంగా మాట్లాడిన టీడీపీ మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో యువత పాత్ర కీలకమని, దేశ



సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో సహకరించిన మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరికీ ఆయన ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు దేశభక్తిని మరింత బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా ముగియగా, పాల్గొన్న వారందరూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేశారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**జనవరి 26 నిర్మల్ జిల్లా ప్రతినిధి//:**రాణి రుద్రమదేవి వేషధారణల్లో విద్యార్థిని స్థానిక సారంగాపూర్ మండలంలో గల వింధ్య స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రమేష్ శ్రీరాం శ్రీనివాస్, సాయినాథ్ ,శ్రీనివాస్ గౌడ్ ,శ్రీలత , పల్లవి ,భారతి ,సుమన్య, లావణ్య, మంజుల , స్రవంతి, సులోచన ,దివ్య ,గౌతమి,సోని, సంధ్యారాణి,హారిక, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ముధోల్: జనవరి 26 :**ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను విద్యార్థులకు వివరించారు. అలాగే దేశభక్తి భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, భారత సైన్యం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రబింద్ర పాఠశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ముధోల్: జనవరి 26** ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర పాఠశాలలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన మరియు పాటలు పాడటం జరిగింది. అదేవిధంగా పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు కూడా అందజేయడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని తెలిపారు. 1930 జనవరి 26న బ్రిటిష్ వాళ్ళ కంటే ముందు భారతీయులు జనవరి 26 ను స్వాతంత్రం పొందిన రోజుగా గుర్తుంచుకొని నవంబర్ 26వ తేదీన మన రాజ్యాంగాన్ని రాసుకున్నప్పటికీ రెండు నెలలు ఆగి మరి జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నామని, మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్. డైరెక్టర్ పోతన్నయాదవ్. భీమ్రావు దేశాయ్ ఉపాధ్యాయలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముధోల్ లో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక



**ముధోల్:26జనవరి :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ లో మంగళవారం తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల ఫిర్యాదుల వేదిక ఉంటుందని ట్రాన్స్కో ఏఈ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదికకు సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ, మెంబర్ (టెక్నికల్ )రామకృష్ణ, మెంబర్(ఫైనాన్స్) సత్యనారాయణ, రాజ గౌడ్ లు హాజరు కానున్నారు. దీంతో ముధోల్, లోకేశ్వరం, తానూర్ ,బాసర మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదులు, నివృతి చేసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ ఫిర్యాదుల వేదిక నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సంకల్ప్ వ్యాలీ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ముధోల్:జనవరి 26:** ముధోల్ :మండలంలోనీ సంకల్ప్ వ్యాలీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేష్ జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషారావు. విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఎల్కతుర్తి, జనవరి 26 :**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అల్టిట్యూడ్ హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్, పిరమిడ్స్, కోలాటం, డంబెల్స్ వంటి ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరు కార్తీక్ రావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను విద్యార్థులకు వివరించారు. అలాగే దేశభక్తి భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, భారత సైన్యం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, మమత, కవిత, శ్వేత, గీత,అనుష,సురేష్,ఆశ బేగం, కిషోర్, రమ్య తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్కేపల్లి పాఠశాల లో 77వ గణతంత్ర వేడుకలు




**భీమారం, జనవరి 26 :**భీమారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఆర్కేపెల్లి పాఠశాలలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల హెడ్మాస్టర్ స్వరూప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన మరియు పాటలు పాడటం జరిగింది. అదేవిధంగా పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు కూడా అందజేయడం జరిగింది. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ స్వరూప మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని తెలిపారు. 1930 జనవరి 26న బ్రిటిష్ వాళ్ళ కంటే ముందు భారతీయులు జనవరి 26 ను స్వాతంత్రం పొందిన రోజుగా గుర్తుంచుకొని నవంబర్ 26వ తేదీన మన రాజ్యాంగాన్ని రాసుకున్నప్పటికీ రెండు నెలలు ఆగి మరి జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నామని, మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ లు రంగు రవీంద్రచారి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**కలెక్టరు కార్యాలయం ఎన్టీఆర్ మినీ స్టేడియం లో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**




**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి:**నిర్మల్ జిల్లా ఉదయం కలెక్టర్ క్యాంపుకార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు.

అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీసు పరేడ్ వాహనంపై పరేడ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను వెల్లడించారు. ఆ తర్వాత కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసుల ఉత్తమ సేవలకు గాను పలువురికి మెడల్స్ అందించారు. ఉత్తమ పనితీరుకు ప్రశంసా పత్రాలు కొలమానమని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, అదనపు ఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్రా రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ పెన్నులు ప్యాడ్లు అందజేసిన ఉప సర్పంచ్ కో ప్లే నాగనాథ్



**జనవరి 26 ( బాసర ప్రతినిధి ) :**నిర్మల్ జిల్లా:– బాసర మండలం లోని కీర్గుల్ కె గ్రామ ఉపసర్పంచ్ కో ప్లే నాగనాథ్ జన్మదిన పురస్కరించుకొని వినుత ఆలోచనతో తన జన్మదిన సందర్భంగా డబ్బులు వృథా చేయకుండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్ లో అందజేశారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా . సర్పంచ్ మాలేగం మధు ప్రీతి. సురేష్ ఉప సర్పంచ్ నాగనాథ్. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శుభకార్యాలు వేడుకులు పేరిట డబ్బు వృథా చేయకుండా ఉప్ప సర్పంచ్ కో ప్లే నాగనాథ్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలన్నారు. ఆయన అందజేసిన విద్యా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. మాలేగం సురేష్ మాట్లాడుతూ, పిల్లలు మంచి క్రమశిక్షణతో చక్కగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని, ఎప్పుడు తమ సహకారం పిల్లలకు ఉంటుందని తెలియజేశారు. గ్రామ యువకుడు పల్లె పోతున్న యాదవ్ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. గ్రామస్తులు విడిచి పెద్దలు వార్డ్ మెంబర్స్. సర్పంచ్ దేవేందర్. సిందే వినాయకరావు పటేల్. చంద్రకాంత్ పటేల్. గ్రామ యువకులు. విద్యార్థులు ఉన్నారు.

# అష్ట గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ముధోల్, జనవరి 26 :**ముధోల్ మండల కేంద్రం లో నిఅష్ట గ్రామపంచాయతీ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎందరో స్వాసంత్ర సమర యోధులు తమ ప్రాణాలు వదిలి తే మనకు ఈ స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న పరిశుభ్రత కార్మికులకు గ్రామ పంచాయతీ తరపున ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, గంగాధర్. కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా జనవరి 27** :పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 స్వసంత్రం వచ్చింది కానీ నిజానికి వాళ్ళ రాజ్యాంగంలోని పరిపాలన జరుగుతుంది కాబట్టి మన మేధావులు మనకు ఒక రాజ్యాంగం ఉండాలని ఒక ముసాయిదా కమిటీ వేసి దానికి అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉండడంతో ప్రపంచ దేశాలు తిరిగి ఏ దేశంలో ఉన్నతమైన రాజ్యాంగం ఉన్నారు అలాంటి రాజ్యాలనుంచి సూచనలు పరిపాలన తీసుకొని మన భారతదేశాన్ని ఒక సుదీర్ఘమైన నికితపూర్వక రాజ్యాంగం ఉండాలని విధంగా భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది భారత రాజ్యాంగాన్ని రచించడానికి సుమారు కాలవ్యవధి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది ఈ రచించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా ప్రతిదీ పొందుపరిచి రచించడం జరిగిందని చెప్పడం జరిగిందిఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్న :కోడూరి సాయికుమార్




**సూర్యాపేట జిల్లా :** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికార వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కోడూరి సాయికుమార్ కు ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కే. నరసింహం జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యావేత్తలు స్వతంత్ర సమరయోధులు రాజకీయ నాయకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు, ఈ విషయంపై సాయికుమార్ స్పందిస్తూ నాకు ఉత్తమ ప్రశంసా పత్రం రావడం ఎంతో సంతోషంగా ఉందని కష్టపడి పని చేసే వారికి ఫలితం తప్పకుండా వస్తుందని తెలిపారు, ప్రశంసా పత్రం రేసులో సెలక్షన్ చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మనం పైనాపిల్ ను తింటే.. అది మనల్ని తింటుందా.. దీన్ని వెనకున్న అసలు రహస్యాలు తెలిస్తే మీరు అవాక్కవ్వాల్సిందే..



బరువు తగ్గాలనుకునే వారికి, జీర్ణక్రియ మెరుగుపడాలని కోరుకునే వారికి పైనాపిల్ ఒక అద్భుతమైన వరం. విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లతో నిండిన ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ చాలామంది దీనిని తినడానికి భయపడుతుంటారు.. కారణం నాలుక దురద. దీని వెనకున్న అసలు రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. పైనాపిల్.. చూడగానే నోరూరించే పండు.. తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు. కానీ పైనాపిల్?ను ఒక్క ముక్క నోట్లో పెట్టుకోగానే నాలుకపై చిన్నపాటి మంట, దురద లేదా ఏదో గుచ్చుకున్నట్లు అనిపిస్తుంది.చాలామంది ఇది పండులో ఏదైనా లోపం ఏమో అని భయపడతారు. కా, దీని వెనుక ఒక ఆసక్తికరమైన జీవక్రియ దాగి ఉంది. పైనాపిల్?లో బ్రోమెలైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడం సిద్ధహస్తురాలు. సాధారణంగా మనం ఆహారాన్ని జీర్ణం చేసుకుంటాం..కానీ పైనాపిల్ విషయంలో.. మనం దానిని నములుతున్నప్పుడు, అందులోని బ్రోమెలైన్ మన నోటిలోని సున్నితమైన కణజాలం, నాలుకపై ఉండే ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుంది. అంటే సాంకేతికంగా చెప్పాలంటే.. మనం పైనాపిల్?ను తింటుంటే, పైనాపిల్ మనల్ని తింటుందన్నమాట. అయితే ఈ దురదను చూసి కంగారు పడక్కర్లేదు.శరీరానికి మేలు ఈ ఎంజైమ్ మన కడుపులోకి వెళ్లగానే అక్కడి జీర్ణ రసాల వల్ల అది జీర్ణమైపోతుంది. నిజానికి ఇది జీర్ణక్రియకు, శరీరంలో వాపులను తగ్గించడానికి ఎంతో మేలు చేస్తుంది. మన నోటిలోని కణాలు చాలా వేగంగా పునరుత్పత్తి చెందుతాయి. అందుకే పైనాపిల్ తిన్న తర్వాత కలిగే ఆ మొద్దుబారినట్లు ఉండే అనుభూతి కొద్దిసేపట్లోనే తగ్గిపోతుంది. పైనాపిల్ రుచిని ఆస్వాదిస్తూనే, ఆ దురద నుండి తప్పించుకోవడానికి ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయిఉప్పు నీటి చిట్కా: పైనాపిల్ ముక్కలను కోసిన తర్వాత కొద్దిసేపు ఉప్పు నీటిలో నానబెట్టండి. ఉప్పు బ్రోమెలైన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది.వేడి చేయడం: పైనాపిల్?ను గ్రిల్ చేసినా లేదా ఉడికించినా అందులోని ఎంజైమ్లు నిర్వీర్యం అవుతాయి. అందుకే పైనాపిల్ పిజ్జా తిన్నప్పుడు నాలుక దురద పెట్టదు.పండిన పండునే ఎంచుకోండి: పచ్చి పైనాపిల్?లో ఈ ఎంజైమ్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పండు బాగా పండిన తర్వాత తింటే ఈ సమస్య తక్కువగా ఉంటుంది.మధ్య భాగం వద్దు: పైనాపిల్ మధ్యలో ఉండే గట్టి భాగంలో బ్రోమెలైన్ ఎక్కువగా ఉంటుంది.దానిని పక్కన పెడితే దురద తగ్గుతుంది.పైనాపిల్ వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఇందులో క్యాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి మంచిది.విటమిన్-సి పుష్కలంగా ఉండటం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి కాపాడుతుంది.ఇందులో ఉండే మాంగనీస్ ఎముకలను బలంగా ఉంచుతుంది.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ న్యాయ కళాశాల ఎల్ బి నగర్ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా న్యాయ కళాశాల 77వ గణతంత్ర దినోత్సవాన్ని గొప్ప ఉత్సాహంతో మరియు దేశభక్తితో జరుపుకుంది. శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎ మాజీ జాయింట్ డైరెక్టర్ (CBI అధికారి) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమ ఉపన్యాసంతో పిల్లలకు న్యాయవాదులుగా ఏ విధంగా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలో కూలంకషంగా చెప్పి వారిలో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఉదయ్ కాంత్ కంపల్లి తమ ఉపన్యాసంతో న్యాయవాది వృత్తిపై ఎంతో గౌరవాన్ని పెంపొందించుకునే విధంగా పిల్లలకు మార్గ నిర్దేశకత్వాన్ని చేయడం జరిగింది. TGSWREIS శ్రీమతి కె. నిర్మల గారు రంగారెడ్డి స్టేట్ ఆఫీసర్; శ్రీమతి ఎన్. రజిని గారు, ఫ్లీ-II ఆఫీసర్, వి. లక్ష్మాంజలి దేవి, జోన్ VI అధికారి, డాక్టర్ సిహెచ్. మానస ప్రిన్సిపాల్, మరియు పి.కవిత వైస్ ప్రిన్సిపల్. అందరూ రాజ్యాంగం పట్ల నిబద్ధతను మరియు పౌరుల యొక్క బాధ్యతను వారి విధులను గుర్తు చేయడం జరిగింది.జాతీయ జెండాను ఆవిష్కరించడంతో వేడుక ప్రారంభమైంది, తరువాత మార్చ్ పాస్ట్ మరియు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. కాలేజీ న్యాయ పరీక్షలలో అగ్రస్థానంలో నిలిచిన వారికి మరియు రంగోలి విజేతలకు పతకాలు మరియు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను హైలైట్ చేసింది మరియు జాతీయ గౌరవాన్ని జరుపుకుంది.కళాశాల పరిపాలన అతిథులకు కృతజ్ఞతలు తెలిపింది మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని అభినందించింది.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక సర్పంచ్ సిహెచ్ జైపాల్ రెడ్డి













**వికారాబాద్ జిల్లా పూడూరు మండలం జనవరి 27** : పూడూరు మండల్ పరిధిలో నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో ,77వ గణతంత్ర దినోత్సవ పాల్గొన్న గ్రామ సర్పంచ్ సిహెచ్ జైపాల్ రెడ్డి వార్డు నెంబర్స్ గ్రామ సీనియర్ నాయకులు గ్రామ యువజన నాయకులు గ్రామ ఉపాధ్యాయులు చిన్నారి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. గ్రామంలో వివిధ జండా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు జండా కార్యక్రమం పాల్గొన్నారు. తర్వాత పాఠశాలలో నిర్వహించిన ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులకు క్రీడల విషయంలో డొనేషన్ చేసిన డొనేషన్ చేసిన గ్రామ సర్పంచ్ సిహెచ్ జైపాల్ రెడ్డికి శాలువాతో సన్మానించడం జరిగింది అదేవిధంగా పాఠశాలకు డొనేషన్ చేసిన ప్రతి ఒక్కరిని కూడా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఇంతే కాకుండా చిన్నారి బాలబాలికలతో ఇంగ్లీషులో స్పీచ్ మాట్లాడించడం జరిగింది.చిన్నారి విద్యార్థులతో పాటలు డాన్స్ ప్రోగ్రామ్లతో నాయకులను సంతోష పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సిహెచ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వతంత్రం వచ్చింది కానీ బ్రిటిష్ వారు పరిపాలించిన రాజ్యాంగంతోనే పరిపాలన అందించారు. కానీ దానికి అప్పట్లో అప్పట్లో మన మేధావులు ఒప్పుకోలేకపోయారు అందుకు అనుగుణంగా మన భారతదేశంలో మేధా మేధావు లైనటువంటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ చైర్మన్ గా ఒక ముసాయిదా కమిటీ వేయడం జరిగింది.దానికి ఒక అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వివరించడం జరిగింది.ఆయన ప్రపంచ దేశాలు తిరిగి మన భారతదేశ రాజ్యాంగం ఒక సుదీర్ఘమైన రాజ్యాంగంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే చాలా ఆలోచన చేసి ప్రపంచ దేశాల రాజ్యాంగాన్ని తీసుకొని మన భారత రాజ్యాంగాన్ని ఇలాంటి రాజ్యాంగం ఎక్కడ ఉండొద్దని విధంగా చాలా ఆలోచన చేసి రచించడం జరిగింది. దానికి పట్టిన కాలవ్యవధి సుమారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సుధీర్య కాల వ్యవధిలో మన భారత రాజ్యాంగాన్ని రచించాడు. రచించిన భారత రాజ్యాంగంలో ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలు సమానత్వం అన్ని విధాల పొందుపరిచి భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు కాబట్టి గణతంత్ర దినోత్స వంగా జరుపుకోవడం జరిగింది..అందుకే మనము ఇంత స్వేచ్ఛ స్వతంత్రాలతో మన భారతదేశంలో ఉండగలుగుతున్నామని చెప్తున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్స్ గ్రామ యువజన నాయకులు గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయ బృందం చిన్నారి బాలబాలికలు పాల్గొనడం జరిగింది...

# పేట మండలంలో ముగ్గురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగుల అవార్డులు






**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట** మండలంలోని ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తున్న ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా గుర్తిస్తూ జిల్లా యంత్రాంగం ప్రశంసా పత్రాల న అందజేసింది ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డు అసూరి సరళ.. మహిళా కానిస్టేబుల్ వైజయంతి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డుకు అల్లాదుర్గం ప్రాజెక్టులోని పెద్ద శంకరంపేట తొమ్మిదవ అంగన్వాడీ సెంటర్ ఉపాధ్యాయురాలు అసురీ సరళ ఎంపికయ్యారు. ఆమెకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ బాలల పోషణ, విద్యా అభివృద్ధిలో అంగన్వాడీ ఉపాధ్యాయినుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయినులను ప్రభుత్వం గుర్తించి అవార్డుల ద్వారా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అడిషనల్ కలెక్టర్ నాగేష్, టిడబ్ల్యూడీఓ హేమ భార్గవి, సిడిపిఓ పద్మతో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# యాలకులు ఆరోగ్యానికి మంచివే, వీరికి మాత్రం కాదు..!!



యాలకులు. సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు.. ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలుంటాయి. అవి ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయి. యాంటీ మైక్రోబయల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ లక్షణాలు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని అంటున్నారు. ప్రతిరోజూ యాలకులు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, కొందరికి మాత్రం యాలకులు తీసుకోవటం సరి కాదని నిపుణులు చెబుతున్నారు. ఎవరు వీటికి దూరంగా ఉండాలో స్పష్టత ఇస్తున్నారు.యాలకులకు వంటల్లో ఉపయోగించడమే కాకుండా, కొద్దిమంది ప్రతిరోజూ నేరుగా తింటుంటారు. ఇలా ప్రతిరోజూ యాలకులు తినడం వల్ల శరీరంలో ఎన్నో మార్పులు జరుగుతాయి. యాలకులు జీర్ణశక్తిని పెంచడంలో బాగా సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక యాలక గింజ నమలడం వల్ల గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలకు చెక్ పెట్టవొచ్చు. కండుపులో మంటనూ తగ్గిస్తుంది. యాలకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపి, దుర్వాసనను పోగొడతాయి. చిగుళ్ల ఇన్ఫెక్షన్లు రాకుండా రక్షిస్తాయి. యాలకులు రక్తపోటును కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్స్ రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె జబ్బుల సమస్యలను చాలావరకు తగ్గిస్తాయి. తరుచూ వచ్చే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి ఇబ్బందులతో బాధపడేవారికి యాలకులు మంచి ఉపశమనం కలిగిస్తాయి.ఆరోగ్య ప్రయోజనాలు యాలకులు ఊపిరితిత్తులలో గాలి ప్రవాహాన్ని మెరుగుపరిచి ఈజీగా శ్వాస తీసుకునేలా చేస్తుంది. ఇటీవల కాలంలో చాలామంది తమ పనుల వల్ల ఒత్తిడి, డిప్రెషన్?కు లోనవుతున్నారు. అలాంటి వారు యాలకుల టీ లేదా యాలకులు నోట్లో వేసుకుని నమిలితే మనసు ప్రశాంతంగా ఉంటుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన దూరమవుతాయి. అయితే, యాలకులు ఆరోగ్య పరంగా ప్రయోజనాలు కలిగించినా.. కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నవారు.. మరి కొందరు మాత్రం వీటికి దూరంగా ఉండటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో చికిత్స తీసుకుంటున్నారు యాలకులు వినియోగించకపోవటం మంచిదని చెబుతున్నారు. అదే విధంగా కిడ్నీలో రాళ్లు ఉన్నవారు సైతం యాలకులకు వాడకపోవటం బెటర్ అని సూచిస్తున్నారు. ఇక.. గర్భవతులు సైతం యాలకులు తీసుకోవద్దని సూచన చేస్తున్నారు. చర్మ సంబంధిత సమస్యలు ఉన్న వారు.. ఇన్ఫెక్షన్లతో బాధ పడుతున్నవారు యాలకులకు దూరంగా ఉండటం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# 355 రోజుల పాటు దాచుకున్న కసినంతా కక్కేశాడు



దాదాపు 355 రోజుల తర్వాత టీమిండియా జెర్సీ ధరించిన బిష్ణోయ్, తనపై ఉన్న అంచనాలను ఏమాత్రం వమ్ము చేయలేదు. 4 ఓవర్ల కోటాలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కివీస్ జట్టులో డేంజర్ బ్యాటర్లుగా పేరున్న గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మన్‌లను అవుట్ చేసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. అతని కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ చూస్తుంటే, అతను ఎక్కడా ఫామ్ కోల్పోయినట్లు కనిపించలేదు.మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, రవి బిష్ణోయ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. “రవి బిష్ణోయ్?కు తన బలాలు ఏంటో బాగా తెలుసు. ఏ సమయంలో ఏ బంతి వేయాలి, బ్యాటర్ మైండ్ సెట్ ఎలా ఉంటుందో అతను ముందే పసిగడతాడు. జట్టు ఒత్తిడిలో ఉన్నప్పుడు తన అద్భుత ప్రదర్శనతో ఆ ఒత్తిడిని దూరం చేస్తాడు. అటువంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మాకు దక్కిన గౌరవం” అని సూర్య పేర్కొన్నాడు. బిష్ణోయ్ వికెట్ల మధ్య స్పీడు, గూగ్లీలు వేయడంలో ఉన్న నైపుణ్యం టీమిండియా బౌలింగ్‌కు కొత్త శక్తిని ఇచ్చాయి.అయితే జట్టుకు దూరంగా ఉన్న ఆ 355 రోజులు బిష్ణోయ్ ఏం చేశాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై రవి మాట్లాడుతూ.. “జట్టుకు దూరమైనా క్రికెట్‌కు మాత్రం దూరం కాలేదు. నా సొంత ఊరు జోధ్‌పూర్‌లో నా కోచ్‌తో కలిసి ప్రతిరోజూ నెట్స్?లో తీవ్రంగా శ్రమించాను. నా బౌలింగ్‌లో ఉన్న లోపాలను సరిదిద్దుకున్నాను. విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ, రంజీ ట్రోఫీలో మ్యాచ్?లు ఆడటం వల్ల నాకు మ్యాచ్ ప్రాక్టీస్ లభించింది. దేశవాళీ క్రికెట్?లో రాణించడం వల్లే ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేయగలిగాను” అని తన కష్టాన్ని వివరించాడు.రవి బిష్ణోయ్ రీఎంట్రీ టీమిండియాకు రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఒక గొప్ప సంకేతం. కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్ వంటి క్వాలిటీ స్పిన్నర్లు అందుబాటులో ఉండటం భారత్‌కు పెద్ద బలం. గౌహతి విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే దూకుడును ప్రదర్శించాలని భావిస్తోంది. బిష్ణోయ్ లాంటి ఆటగాళ్లు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటే భారత్ బౌలింగ్ విభాగం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరంగా మారుతుందనడంలో సందేహం లేదు.



# దీంట్లో ఐరన్ పెట్టవా బ్రో

గౌహతిలోని బర్సాపరా స్టేడియం సాక్షిగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాట్‌తో చేసిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. అతను కొడుతున్న బాదుడు చూసి, అసలు ఆ బ్యాట్ కర్రతో చేసిందా లేక ఐరన్‌తో చేసిందా అన్న అనుమానం ప్రత్యర్థి ఆటగాళ్లకు కలిగింది. అందుకే మ్యాచ్ ముగిసిన తర్వాత కివీస్ ఆటగాళ్లు స్వయంగా అభిషేక్ బ్యాట్‌ను చెక్ చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ మరోసారి తన విశ్వరూపం చూపించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ చేసిన బ్యాటింగ్ విన్యాసాలు చూస్తుంటే.. స్టేడియంలో ఏదో సునామీ వచ్చిందా అన్నట్లు అనిపించింది. కేవలం 20 బంతుల్లోనే 68 పరుగులు బాదిన అతను, 340 స్ట్రైక్ రేట్‌తో కివీస్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. ఇందులో 7 ఫోర్లు, 5 భారీ సిక్సర్లు ఉన్నాయి. కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్, భారత్ తరపున టీ20ల్లో రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు.అభిషేక్ శర్మ కొట్టిన ప్రతి షాట్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండటంతో కివీస్ ఆటగాళ్లు ఆశ్చర్యపోయారు. బంతి బ్యాట్‌కు తగిలితే చాలు నేరుగా బౌండరీ అవతలే పడింది. మ్యాచ్ ముగిసిన తర్వాత న్యూజిలాండ్ ఆటగాళ్లు డెవాన్ కాన్వే, జేకబ్ డఫీ నేరుగా అభిషేక్ దగ్గరకు వెళ్లి అతని బ్యాట్?ను పరీక్షించారు. ఆ బ్యాట్ బరువు ఎంత ఉందిఅది అంత పవర్?ఫుల్ ఎలా ఉంది అని వారు ఆశ్చర్యంగా చూడటం కెమెరాలకు చిక్కింది. అభిషేక్ తన బ్యాట్‌ను వారికి చూపిస్తూ నవ్వుతూ సరదాగా ముచ్చటించాడు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది.అసలు మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), రవి బిష్ణోయ్, హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేసి కివీస్?ను కట్టడి చేశారు. 155 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు తొలి బంతికే సంజూ శాంసన్ వికెట్ కోల్పోయి షాక్ తగిలినా, అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆ కష్టాన్ని మర్చిపోయేలా చేశారు.సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా, భారత్ కేవలం 10 ఓవర్లలోనే 158 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. అంటే ఇంకా సగం ఓవర్లు మిగిలి ఉండగానే టీమిండియా ఘనవిజయం సాధించి 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అభిషేక్ శర్మ చూపించిన ఈ అరాచకానికి కివీస్ బౌలర్లు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఈ విజయంతో భారత జట్టు తన ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పింది.



# టీమ్ రెడీ..క్రికెట్ కిట్లు రెడీ కానీ బోర్డర్ దాటడానికి పీఎం పర్మిషన్ కావాలట

ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆదివారం (జనవరి 25) లాహోర్?లో పాక్ జట్టును ప్రకటించిన పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, జట్టును ఎంపిక చేసినప్పటికీ టోర్నీలో పాల్గొంటామో లేదో ఇప్పుడే చెప్పలేమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తుది నిర్ణయం పాక్ ప్రభుత్వం, ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.టీ20 ప్రపంచకప్ 2026 కోసం పాకిస్థాన్ తన 15 మంది సభ్యుల జట్టును ప్రకటించినప్పటికీ, టోర్నీలో పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్?లో ఆడలేమని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తప్పుకోవడంతో, ఐసీసీ ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్?ను చేర్చింది. ఈ విషయంలో బాంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, ఐసీసీ తీరును తప్పుబట్టారు. “ప్రభుత్వం నుంచి మాకు ఆదేశాలు అందాలి. ప్రభుత్వం వెళ్లొద్దు అంటే మేము వెళ్లము. ఐసీసీ తన ద్వంద్వ నీతిని వీడాలి” అని నఖ్వీ ఆటగాళ్లతో జరిగిన సమావేశంలో ఘాటుగా వ్యాఖ్యానించారు.ఇక జట్టు విషయానికి వస్తే.. ఈ మెగా టోర్నీకి సల్మాన్ అలీ ఆఘాను కెప్టెన్?గా నియమించారు. మాజీ కెప్టెన్ బాబార్ ఆజమ్ జట్టులోకి తిరిగి రాగా, స్టార్ పేసర్ హారీస్ రవూఫ్?పై వేటు పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రీలంకలోని స్పిన్ పరిస్థితులకు అనుగుణంగా జట్టును ఎంపిక చేశామని, అందుకే రవూఫ్ స్థానంలో అదనపు స్పిన్నర్లను తీసుకున్నామని సెలెక్టర్ ఆకిబ్ జావేద్ వివరించారు. మరోవైపు స్టార్ పేసర్లు షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.పాకిస్థాన్ తన గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ శ్రీలంకలోని కొలంబోలో ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 15న చిరకాల ప్రత్యర్థి భారత్?తో పాక్ తలపడాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ మొండిగా వ్యవహరించిందని, ఒకే దేశం (భారత్) ఆధిపత్యం నడుస్తోందని నఖ్వీ ఆరోపించారు. ప్రస్తుతానికి జట్టును ప్రకటించినా, ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాతే పాక్ జట్టు భవిష్యత్తుపై స్పష్టత రానుంది. ఒకవేళ పాక్ తప్పుకుంటే ప్రపంచకప్ క్రేజ్ భారీగా తగ్గే అవకాశం ఉందిపాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ జట్టు: సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబార్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహమ్మద్ నఫీ (కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (కీపర్), సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (కీపర్), ఉస్మాన్ తారిక్.

# సంచలన నిర్ణయం టీసీఎల్ చేతికి సోనీ టీవీలు




వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనంలో సోనీ గ్రూప్ కార్పొరేషన్ తన టీవీ వ్యాపారాన్ని విభజించాలని ప్రణాళికలు ప్రకటించింది. కంపెనీ తన హోమ్ ఎంటంటైన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటాను చైనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ౹జూ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు విక్రయిస్తోంది. మిగతా 49 శాతం సోనికి ఉంటుంది. ఈ మైలురాయి ఒప్పందం తర్వాత రెండు కంపెనీలు జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తాయి. ఇది ఏప్రిల్ 2027లో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది.ఈ చర్య జపనీస్ కంపెనీలు తక్కువ లాభదాయక టెలివిజన్ హార్డ్‌వేర్ విభాగంపై ఆధారపడటంలో మార్పును ప్రతిబింబిస్తుంది. సోనీ ఇప్పుడు తన దృష్టిని సాంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుండి ప్లేస్టేషన్ వంటి అధిక-వృద్ధి, మరింత లాభదాయక విభాగాలకు మారుస్తోంది. భవిష్యత్ టీవీలు ‘సోనీ’, ‘బ్రావియా’ బ్రాండింగ్‌ను నిలుపుకుంటాయి. కానీ వాటి ప్రధాన ప్రదర్శన సాంకేతికతను ఇప్పుడు ౹జూ అందిస్తుంది.శీతాకాలంలో వేడినీటితో స్నానం చేస్తే ఎముకలు బలహీనపడతాయా?ఈ ఏర్పాటు ప్రపంచ మార్కెట్లో తన బలమైన బ్రాండ్ ఉనికిని కొనసాగించడానికి, టీవీ తయారీకి సంబంధించిన అధిక ఖర్చులు, తక్కువ లాభదాయకత సవాళ్లను తగ్గించడానికి సహాయపడుతుందని సోనీ చెబుతోంది. సోనీ అధ్యక్షుడు, జజూా కిమియో మాకి ప్రకారం, వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించడానికి రెండు కంపెనీల నైపుణ్యాన్ని మిళితం చేయడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు.ఈ వ్యూహాత్మక ఒప్పందంలో ౹జూ ఈ జాయింట్ వెంచర్‌కు నాయకత్వం వహిస్తుంది. 51% మెజారిటీ వాటాను కలిగి ఉంటుంది. స్థిరమైన వృద్ధికి ఈ భాగస్వామ్యాన్ని బలమైన పునాదిగా ౹జూ ఛైర్మన్ డు జువాన్ అభివర్ణించారు. ఈ ఒప్పందం సోనీ హార్డ్‌వేర్ ఆధారిత వ్యాపార నమూనా నుండి సాఫ్ట్‌వేర్, సేవల ఆధారిత వ్యాపార నమూనాకు మారడానికి సహాయపడుతుందన్నారు. కొనసాగనున్న బ్రాండ్లుటీసీఎల్, సోనీ కలిసి జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముడవుతున్న సోనీ, టీసీఎల్ టెలివిజన్లు అలాగే అమ్మకానికి ఉంటాయి. టీవీ సెగ్మెంట్ నుంచి సోనీ బయటకు వెళ్లిపోవట్లేదు. కానీ నేరుగా ఇకపై ఈ టీవీల వ్యాపారాన్ని సోనీ నిర్వహించదని చెబుతున్నారు. ఈ బాధ్యత టీసీఎల్ చూసుకుంటుంది. అయితే సోనీ బ్రాండ ముఖ్యంగా బ్రావియా టీవీలు, హోమ్ ఆడియో ఉత్పత్తులకు కస్టమర్ కేర్‌అంతా టీసీఎల్ చూసుకోనున్నట్లు తెలుస్తోంది. టెక్నాలజీ, ఇతరత్రా అంశాల్లో సోనీ మద్దతు టీసీఎల్‌కు ఉంటుందని తెలుస్తోంది.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ శుభవార్త




ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సారి బడ్జెట్?లో ఏమేమీ ఉంటాయనే దానిపై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. ట్యాక్స్ మినహాయింపుల్లో సామాన్య, మధ్యతరగతికి ఉపయోగపడేలా ఏం ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇక పెన్షనర్లకు సంబంధించి ఎలా నిర్ణయాలు ఉంటాయనేది చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు బడ్జెట్?లో కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందని తెలుస్తోంది. అదేంటంటే.. రిటైర్మెంట్ తర్వాత వచ్చే పెన్షన్ కనీస పరిమితిని పెంచనుందని సమాచారం. బడ్జెట్?లో ఈ ప్రకటన ఉండవచ్చని చెబుతున్నారు.పెన్షన్ పెంపుప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత నెలనెలా రూ.వెయ్యి వరకు కనీస పెన్షన్ పొందే సౌకర్యం ఉంది. గత 11 సంవత్సరాలుగా ఈ పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి మార్పులు లేదు. ద్రవ్యోల్బణం, దేశంలోని ఆర్థిక పరిస్థితులను బట్టి ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఈపీఎఫ్‌వో పెన్షన్ లిమిట్‌ను పెంచాలని ఎప్పటినుంచో ఉద్యోగ సంఘాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో రూ.వెయ్యి కనీస పెన్షన్ ఎందుకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ఉద్యోగి సంఘాలు ఎప్పటినుంచో దీనిని పెంచాలని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. జనవరి 6వ తేదీన కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రితో భారతీయ మజ్దూర్ సంఘ్ సభ్యులు సమావేశమయ్యారు. ఈపీఎఫ్?వో సభ్యులకు రిటైర్మెంట్ తర్వాత వచ్చే కనీస పెన్షన్‌ను పెంచాలని ప్రతిపాదన పెట్టారు. ఇతర ఉద్యోగి సంస్థ కూడా కనీస పెన్షన్‌ను రూ.7 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశాయి.సుప్రీంకోర్టులో కేసుఇప్పటికే ఈపీఎఫ్‌వో సబ్‌స్క్రైబర్లకు కనీస పెన్షన్‌ను 11 ఏళ్లుగా పెంచకపోవడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. పెన్షన్ పెంపుపై కేంద్రం తన నిర్ణయం తెలిపాలని ఇటీవల సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెంపుపై బడ్జెట్?లో నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై బడ్జెట్‌లో ప్రకటన ఉండొచ్చని చెబుతున్నారు. ఫెసిలిటేషన్ అసిస్టెంట్ల నియామకం ఈపీఎఫ్‌లో అనేక మార్పులు చేస్తున్న కేంద్రం... త్వరలో ఫెసిలిషన్ అసిస్టెంట్లను నియమించేందుకు సిద్ధమవుతోంది. వీళు నాయమాత్రమే రుసుములు తీసుకుని పెన్షన్‌దారులకు సహాయం అందిస్తారు. సీనియర్ సిటిజన్లు పదే పదే కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా వీళ్లు సహాయం అందిస్తారు. ఇలా బడ్జెట్‌లో ఈపీఎవో ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చే పలు ప్రకటనలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి బడ్జెట్‌లో కోట్ల మంది ఈపీఎఫ్ ఖాతాదారులకు ఊరటనిచ్చే ప్రకటనలు ఏవేం ఉంటాయనేది చూడాలి.

# రోజుకు కేవలం రూ.45లతో పొదుపుతో రూ.25 లక్షలు మీ సొంతం!




కష్టపడి సంపాదించిన డబ్బును సరైన చోట పెట్టుబడి పెడితే మంచి రాబడి అందుకోవచ్చు. అంతే కాకుండా మన పెట్టుబడికి ప్రభుత్వ గ్యారెంటీ కూడా ఉంటే ఇంకేం కావాలి. అలాంటి సూపర్ స్కీమ్?గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ూ×జ) దేశంలో అత్యంత విశ్వసనీయ సంస్థగా నిలిచింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న అనేక ఎంపికలలో ూ×జ జీవన్ ఆనంద్ (ప్లాన్ నం.915) పాలసీ తక్కువ ప్రీమియంతో పొదుపు, రక్షణ ప్రయోజనాన్ని కోరుకునే వారికి బెస్ట్ ఆప్షన్.జీవన్ ఆనంద్ పాలసీ లెక్కలు సామాన్యుల బడ్జెట్?ను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఉదాహరణకు మీరు 35 సంవత్సరాల వయస్సు గలవారైతే రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ఎంచుకుంటే, 35 సంవత్సరాల కాలానికి మీ వార్షిక ప్రీమియం సుమారు రూ.16,300 ఉంటుంది. మీరు ఈ మొత్తాన్ని నెలవారీగా లెక్కిస్తే, అది దాదాపు రూ.1,400 అవుతుంది. విషయాలను మరింత సరళీకరించడానికి మీరు రోజుకు రూ.45 నుండి రూ.46 వరకు మాత్రమే ఆదా చేయాలి. ఈ చిన్న మొత్తాన్ని క్రమశిక్షణతో పొదుపు చేయడం వల్ల పరిపక్వత సమయంలో గణనీయమైన మొత్తం లభిస్తుంది. ప్రస్తుత బోనస్ రేట్ల ఆధారంగా, పాలసీ పరిపక్వత సమయంలో మీరు దాదాపు రూ.25 లక్షల మొత్తాన్ని అందుకుంటారు.ఈ పాలసీ అతిపెద్ద లక్షణం ఏమిటంటే దీనిని ఇతర ప్లాన్?ల నుండి ప్రత్యేకంగా ఉంచుతుంది. సాధారణంగా బీమా పాలసీలు వ్యవధి ముగిసిన తర్వాత చెల్లింపు అందిన తర్వాత గడువు ముగిసిపోతాయి. అయితే జీవన్ ఆనంద్ విషయంలో అలా కాదు. రూ.25 లక్షల మెచ్యూరిటీ మొత్తాన్ని చేరుకున్న తర్వాత కూడా మీ బీమా కవర్ గడువు ముగియదు. పాలసీదారు జీవితాంతం రూ.5 లక్షల రిస్క్ కవర్ కొనసాగుతుంది. అంటే మెచ్యూరిటీ మొత్తాన్ని అందుకున్న సంవత్సరాల తర్వాత, పాలసీదారుడు మరణిస్తే వారి కుటుంబానికి లేదా నామినీకి రూ.5 లక్షల ప్రత్యేక మొత్తాన్ని ఇస్తారు. ఈ పాలసీ రాబడి, రక్షణను అందించడమే కాకుండా పన్ను ప్రణాళికలో కూడా మీకు సహాయపడుతుంది. మీరు చెల్లించే ప్రీమియంలు సెక్షన్ 80జ కింద ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.

# నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ డ్రాగన్ తుదిదశకు షూటింగ్ జూన్ 25న విడుదల చేసేలా ప్లాన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో దూసుకుపోతోంది.తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్ట్‌తో నైట్ షూటింగ్ నిర్వహించారని టాక్. తదుపరి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది.ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవి బస్రూర్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్, కీలక పాత్రలో అనిల్ కపూర్ కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. జూన్ 25 సినిమాని విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు.

---------

# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.






# సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా : రష్మిక

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం.

# 30న వస్తున్న విజయ్ సేతుపతి గాంధీ టాక్స్

?

టాకీ యుగం ప్రారంభమైన తర్వాత వచ్చిన అతి తక్కువ ప్రయోగాత్మక చిత్రాల్లో 'పుష్పక విమానం' ఒకటి. ఆ కోవలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మూవీ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది 'గాంధీ టాక్స్'.విజయ్ సేతుపతి, అదితీరావ్ హైదరీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. కిశోర్ పాండురంగ్ బేలేకర్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుందీ సినిమా. ఈ నెల 30న థియేటర్లలో విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.




# మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ నివాసాలకు స్వయంగా వెళ్లి సన్మానించిన చిరంజీవి





ప్రముఖ సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లు పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒకే ఏడాది ఇద్దరు తెలుగు సినీ నటులకు పద్మశ్రీలు రావడం పట్ల సర్వత్ర సంతోషం వ్యక్తమవుతోంది.ఈ గౌరవం తెలుగు సినీ పరిశ్రమకు, సాంస్కృతిక రంగానికి గర్వకారణంగా నిలిచింది.ఈ ఆనందాన్ని మెగాస్టార్ చిరంజీవి మరింత ప్రత్యేకంగా మార్చారు. ఆయన స్వయంగా మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్ నివాసాలకు వెళ్లి వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన అనుబంధం, పరస్పర గౌరవం ఈ సందర్భంలో ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఇది నిజంగా ఒక ఆనందకరమైన రోజు అని అన్నారు. "పద్మ పురస్కారాలకు ఎంపికైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు... ఇది మన తెలుగు సినిమాకు గర్వకారణం" అని ఆయన పోస్ట్ చేశారు.



# ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నా: హీరోయిన్ ఈషా రెబ్బా

టాలీవుడ్ హీరోయిన్ ఈషా రెబ్బా, దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ మధ్య ప్రేమ, పెళ్లి రూమర్స్ గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. వీరిద్దరు డేటింగ్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో, మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గత దీపావళి పండుగా సందర్భంగా వీరు ఫ్రెండ్స్‌తో కలిసి సెలబ్రేట్ చేసుకున్న ఫొటోలు వైరల్ కావడంతో ఈ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో, ఈషా తనపై వస్తున్న వార్తలపై స్పందించింది.

ఈషా హీరోయిన్‌గా, తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన కొత్త చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఈ నెల 30న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రమోషన్స్ సందర్భంగా ఈషా మాట్లాడుతూ, ఈ రూమర్స్ పై స్పందించింది. "జరుగుతున్న ప్రచారం నిజం కాదు" అని ఆమె స్పష్టం చేసింది. తన తండ్రి కూడా ఈ వార్తలు చూసి "పెళ్లెప్పుడు?" అని అడిగారని చెప్పింది. అయితే, తాను ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నానని తెలిపింది. కానీ, అది ఇంకా ప్రారంభ దశలోనే ఉందని చెప్పింది. అయితే, ఆ వ్యక్తి తరుణ్ భాస్కరా? కాదా? అన్నది మాత్రం స్పష్టం చేయలేదు.

# బాలీవుడ్ తన ఆత్మను కోల్పోయింది

## : ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు



దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు అన్ని భాషల్లో విభిన్నమైన పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న నటుడు ప్రకాశ్ రాజ్. కేవలం నటుడిగానే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై తన అభిప్రాయాలను నిస్సంకోచంగా వెల్లడించే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా హిందీ చిత్ర పరిశ్రమపై (బాలీవుడ్) ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి. కేరళలోని కోజికోడ్‌లో నిర్వహించిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్లో పాల్గొన్న ప్రకాశ్ రాజ్... బాలీవుడ్ ప్రస్తుతం తన అసలైన మూలాలను కోల్పోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పైకి చూడటానికి హిందీ సినిమాలు చాలా రంగులమయంగా, భారీ సెట్లు, గ్లామర్‌తో కనిపిస్తున్నాయని, కానీ లోపల మాత్రం వాటికి ఆత్మ లేదని ఆయన అభిప్రాయపడ్డారు.బాలీవుడ్ సినిమాలను ఆయన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలోని ప్లాస్టిక్ విగ్రహాలతో పోల్చడం విశేషం. చూడటానికి ఆకర్షణీయంగా ఉన్నా, వాటిలో జీవం ఉండదని చెప్పారు. మల్టీప్లెక్స్ సంస్కృతి పెరిగిన తర్వాత హిందీ సినిమా పరిశ్రమ కథలు, భావోద్వేగాలను పక్కన పెట్టి కేవలం లగ్జరీ లుక్స్, భారీ బడ్జెట్లు, మార్కెటింగ్, డబ్బు చుట్టూనే తిరుగుతోందని ఆయన విమర్శించారు.అదే సమయంలో దక్షిణాది సినిమా పరిశ్రమను ప్రకాశ్ రాజ్ ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యంగా తమిళ, మలయాళ సినిమాలు మట్టి వాసన కలిగిన కథలను, సామాన్యుల జీవితాలను, అట్టడుగు వర్గాల సమస్యలను ఎంతో సహజంగా తెరపై చూపిస్తున్నాయని కొనియాడారు. దళితుల వేదన, సామాజిక అసమానతలు వంటి అంశాలను నిజాయతీగా చెప్పే ప్రయత్నం అక్కడి దర్శకులు చేస్తున్నారని చెప్పారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com